


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 10 జులై 2025 పేజీలు 8


## ఒక్క ఇల్లు ఇచ్చిన రాజకీయ సన్యాసం తీసుకుంటా

### - మంత్రి వాకిటి శ్రీహరి



**ఉట్కూర్ మేజర్‌న్యూస్:** గత పది ఏళ్ల టిఆర్ఎస్ పరిపాలనలో ఉట్కూర్ మండలంలో ఒక్క డబుల్ బెడ్ (రూమ్ ఇల్లు ఇచ్చిన తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లులబ్ధిదారులకు ప్రోసిడింగ్ పంపిణీ కార్యక్రమానికి మంత్రి శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూ అల్లుడు కూతురు వస్తే ఏడ పడుకుంటారని పేదవారికి ఇండ్లు ఇస్తానని ఆశ చూపి గత ప్రభుత్వం మండలంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన తాను రాజకీయ సన్యాసం తీసుకుంటా అన్నారు ప్రతి పేదవాడికల సొంతింటి ఇల్లు అని తెలిపారు ఇంకా గ్రామాలలో అక్కడక్కడ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు కంటికి కనిపిస్తున్నాయని అన్నారు నేడు ఇస్తున్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలియజేశారు కొందరి ఇల్లు కట్టుకోవడం మొదలు అయ్యాక డబ్బులు రావని అమాయకపు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు మండల కేంద్రంలో రాత్రి గుండెపోటుతో మరణించిన కథల పోల చిన్న అశోక్ (మేస్త్రి)ఆనాడు ఇచ్చిన ఇందిరమ్మ ఇంట్లోనే ఉండేవాడు అదే ఇంట్లోనే గుండెపోటుతో మరణించాడు వారికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి అప్పగింత పత్రాన్ని వారికి అందిస్తామని చెప్పి గ్రామ నాయకులతో వారికి అందజేశారు ఇలాంటి బీదలు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎందరో ఉన్నారని వారికి విడతల వారిగా తప్పకుండా ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంఘం వారు సన్మానించి వినతి పత్రం సమర్పించడం జరిగింది భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అలాగే చేప పిల్లల పంపిణీ చేయాలని ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏకి మార్చాలని మంత్రి గారికి వినతి పత్రం సమర్పించారు. అధ్యక్షుడు వెంకటరాములు, ప్రధానకార్యదర్శి వసంత్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, డైరెక్టర్లు ప్రకాష్,నరేష్,లక్ష్మయ్య మాజీఎంపీటీసీ డి హనుమంతు ,పాల్గొన్నారు.

**మంత్రి చమత్కారం..** ఫ్రీ బస్సులో వెళ్తున్న ఆడవాళ్లు చప్పట్లు కొట్టాలని మంత్రి కోరగా మగవాళ్ళు చప్పట్లు కొడుతూ ఉండడంతో ఆడవాళ్లకు మాత్రమే బస్సు ఫ్రీ మగవాళ్ళకి కాదు అంటూ చమత్కరించారు దీంతో మంత్రి లో మంచి చమత్కారం ఉందని అక్కడ ఉన్న వారందరూ నవ్వారు అతి త్వరలో కొత్త రేషన్ కార్డులు పెన్షన్ పెంపు ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, హౌసింగ్ డిటి శంకర్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, తాసిల్దార్ చింత రవి, ఏవో గణేష్ రెడ్డి, సిఐ రామలాల్, ఎస్సైలు రమేష్, భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, సర్పంచులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### - సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**బిజినాపల్లి మేజర్ న్యూస్:** ఒక్క నిఘానేత్రం వందమంది రక్షక బట్టలతో సమానమని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం బిజినపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్తో కలిసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బిజినపల్లి మండలంలో ఎన్నారై రామచంద్రారెడ్డి సహకారంతో 6.5 లక్షల వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు నేరాలను అరికట్టాలంటే సీసీ కెమెరాలు ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందులో కాంగ్రెస్ నాయకులు ముందుండి సీసీ కెమెరాల ఏర్పాటును ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్యను రోజురోజుకు తగ్గించవచ్చునని పేర్కొన్నారు అనంతరం వివిధ గ్రామాలకు చెందిన సీసీ కెమెరాలకు విరాళాలు అందజేసిన వారికి శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ సిఐ అశోక్ రెడ్డి బిజినపల్లి ఎస్సై శ్రీనివాస్ తాడూరు తెలకపల్లి తిమ్మాజీపేట నాగర్ కర్నూల్ ఎస్సైలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మొక్కలను ప్రతి ఒక్కరు పెంచాలి

### - పిల్లల పుట్టినరోజు వేడుకకు తల్లిదండ్రులు ఒక మొక్కను నాటాలి
### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మానవాళికి ప్రాణ వాయువునిచ్చి మనుగడనిచ్చే చెట్లను ప్రతి మానవుడు విరివిగా పెంచాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఇకో పార్కులో చెట్లు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇంచార్జి విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి.ఎఫ్.ఓ సత్యనారాయణ తో కలిసి శాసన సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మాన వాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 18-19 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు

మిగతా 2లో






## సంక్షేమ ఫలాలను సమిష్టి సహకారంతో లబ్ధిదారులకు అందించాలి

### - దేశవ్యాప్తంగా టాప్ -5 ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ స్థానాన్ని సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌కి అభినందనలు తెలియజేసిన ఎంపీ మల్లు రవి




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అధికారులు సమిష్టి సహకారంతో పనిచేసి లబ్ధిదారులకు అందించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధి, బ్యాంకర్లు, పంచాయతీ రాజ్,శిశు సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమల శాఖల అధికారులతో వారు చేపట్టిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎం.పి. మల్లు రవి మాట్లాడుతూ, నీతి ఆయోగ్ దేశ వ్యాప్తంగా టాప్%-%5 ర్యాంకింగ్‌లో గట్టు బ్లాక్ స్థానాన్ని సాధించడం పట్ల అభినందనలు తెలియజేస్తూ, ఈ ఘనతకు కృషి చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. బ్యాంకర్లు జిల్లాలో కేటాయించిన లక్ష్యం మేరకు అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలన్నారు.వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిష్కరించే విధంగా పంట రుణాలు, ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు విరివిగా రుణాలు అందించాలని జాతీయ, ప్రైవేటు, గ్రామీణ బ్యాంకులకు సూచించారు. ఎర్రవల్లి, ధరూర్ మండల కేంద్రాలలో కొత్తగా ఎస్. బి.ఐ. బ్రాంచ్ లను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు బ్యాంకర్లు సత్వర చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆదేశించారుగ్రామీణ అభివృద్ధి క్రింద జిల్లాలో 1.56 లక్షల జాబ్ కార్డ్ లు జారీ చేయడం జరిగిందన్నారు. గత మూడు మాసాలుగా ఉపాధి హామీ పథకం కింద 2,074 పని దినాలు కల్పించి రోజుకు రూ. 307/- రూపాయల చొప్పున మొత్తం 14.45 కోట్ల రూపాయలను కూలీలకు దినసరి భత్యం అందించడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వనమహోత్సవం కార్యక్రమం క్రింద నర్సరీలు, ప్లాంటింగ్, ఫిట్టింగ్, మెయింటెనెన్స్ తదితర పనులు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
10 జులై 2025

## మొక్కలను ప్రతి ఒక్కరు పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ (వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ ) విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని జిల్లా ప్రజలను సూచించారు. వృక్షో రక్షిత - రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని కలెక్టర్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది అందరూ పాల్గొని తల ఒక మొక్కను నాటారు.

## జూలై 27 న నిర్వహించే లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షకు అని ఏర్పాట్లు చేయండి

### - జాయింట్ కలెక్టర్ ఆర్ వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నిర్వహించబోయే లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూజి వెంకటేశ్వర్లు ఆదేశించారు లైసెన్సుడ్ సర్వేయర్లకు సంబంధించి జిల్లాల్లో మొదటి విడతలో శిక్షణ పొందుతున్న వారికి పరీక్షల నిర్వహణ గురించి సీసీఎల్ఏ లోకేష్ కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జులై 27న నిర్వహించబోయే లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జులై 15వ తేదీ లోపు పరీక్ష కేంద్రం వివరాలు సిద్ధం చేసి సీసీఎ-ఎల్ఏకు పంపాలని సూచించారు. వనపర్తి జిల్లాలో మొదటి దశ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు 112 మంది ని కేటాయించడం జరిగిందని చెప్పారు. 27వ తేదీ నాడు వీరికి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు థియరీ పరీక్ష ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు ప్రాక్టికల్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించి పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏడి సర్వేయర్ బాలకృష్ణ, ఏవో భాను ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు

## నిబంధనల మేరకు భూసేకరణ

### - బాధితులకు నష్టపరిహారం అందజేత - ఆర్డీఓ రాంచందర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ జరుగుతుందని ఆర్డీవో రామచంద్ర తెలిపారు బుధవారం ఆర్.డి.ఓ. కార్యాలయంలో నారాయణపేట జిల్లాలోని నాలుగు మండలాలలో 21 గ్రామాలలో కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూసేకరణలో భాగంగా. 562.02 ఎకరాల భూసేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం రైతులతో చర్చించి భూసేకరణ చట్టం ప్రకారం రైతుల సమ్మతితో ఎకరాకు 14 లక్షలు చొప్పున ఒప్పుకున్నందున ఎకరాలు 2.11గూ. 6గురు రైతులు కడుమూరు సరస్వతి 4,55,000 కడుమూరు గోవిందు 4,39,936, వర్క్కూరు చంద్రయ్య 9,80,000, వర్క్ ఊరు రమేష్ 6,30,000, వర్కురు లక్ష్మి 1,75000, బొమ్మలు సూగన్న 5, 25,000 చెక్కులు ఇవ్వడం జరిగింది. పై తెలిపిన రైతులు ముందుగా ఒప్పుకొని అందరికి అదర్శ%శీ%గా నిలవడం జరిగింది. కావున ఈ రోజు వారి అంగీకారంతో జిల్లా రైతులు కూడా ఎకరానికి 14,00,000/- ఒప్పుకోవాలని కోరడం జరిగింది. అందుకు వారిని సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో మక్తల్ తాసిల్దార్ రమేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం



నవాబుపేట్ మేజర్‌న్యూస్: విద్యార్థులు ఆటోల్లో పరిమితికి మించి ప్రమాదకరంగా ఆటో వెనకాల నిలబడి ప్రయాణిస్తున్న దృశ్యం బుధవారం"మేజర్ న్యూస్"కు చిక్కింది. మండలకేంద్రానికి, మండల పరిధిలోని మరికల్ కు రాకపోకలు చేస్తున్నారు ఈ విద్యార్థులు. ప్రమాదవశాత్తు ఆటో అదుపుతప్పితే ప్రమాదం జరుగుతుందని తెలిసినా తప్పని పరిస్థితిలో ప్రయాణం చేయకతప్పడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఆర్టీసీఅధికారులు బస్సు సదుపాయం కల్పించాలని కోరుతున్నారు విద్యార్థులు.

# రైతులు పెద్ద మనసుతో బైపాస్ రోడ్డుకు సహకరించాలి

- వనపర్తి బైపాస్ రోడ్డులో స్థలాలు కోల్పోతున్న వారిని ప్రభుత్వపరంగా ఆదుకుంటాం
- మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** నాగవరం బైపాస్ కొత్తకోట రోడ్డు నుంచి మెడికల్ కాలేజ్ మీదుగా పాలకేంద్రం పెబ్బేర్ రోడ్డు వరకు నిర్మించే బైపాస్ రోడ్డులో స్థలాలు కోల్పోతున్న ప్లాట్ల యజమానులు. భూములు కోల్పోతున్న రైతులు సహకరించి వనపర్తి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు ఉదయపు నడక చేపట్టిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రోడ్డు నిర్మాణంలో స్థలాలు కోల్పోయే బాధితులతో మాట్లాడిన ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించిన బాధితులు రోడ్డు నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడి కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి వ్యవసాయబి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ నాయకులు సాయి చరణ్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీశాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- ఈనెల 11న 230 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 11న తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు 230 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, 189 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు, కోనాపూర్ నుండి మాడుగుల, మాడుగుల నుండి దేవరకొండ వరకు 70 కోట్లతో రెండు లైన్ల రహదారి నిర్మాణం కోసం శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు, కుర్మ నుండి కల్వకుర్తి వరకు నాలుగు లైన్ల రహదారి, సెంటర్ లైటింగ్ కు 45 కోట్లు, కుర్మ నుండి తలకొండపల్లి, మక్త మాదారం మీదుగా రెండు లైన్ల రోడ్డుకు 35 కోట్లు, అదేవిధంగా 99 సర్వేలో నాలుగు ఎకరాల్లో వంద పడకల ఆసుపత్రికి 45 కోట్లు, మాడుగుల 30 బెడ్ల హాస్పిటల్ తదితర అభివృద్ధి పనులను మంత్రులచే శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా మాడుగుల మండలంలో 221 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, అభివృద్ధి ఏ రోజు కూడా పట్టించుకోని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ బురదల్ని ప్రయత్నం చేస్తున్నరన్నారు, ఎన్నో ఏళ్ల క్రితం ప్రారంభించిన కే ఎల్ ఐ కాలువ పనులు ఇప్పటివరకు అసంపూర్తిగా ఉండటం గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యమేనని ఎద్దేవ చేశారు, కే ఎల్ ఐ కాలువలో భూములు కోల్పోయిన రైతులకు డబ్బులు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులకు ల్యాండ్ ఆక్వేషన్ డబ్బులు ఇవ్వడం జరిగిందన్నారు, ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని అన్ని రంగులతో అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు, అనంతరం బాలాజీ సింగ్ మాట్లాడుతూ చిత్తశుద్ధి లేని గత ప్రభుత్వ నాయకుల వల్లే తెలంగాణ రాష్ట్రం భ్రష్టు పట్టిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చాక ఈ ప్రాంతానికి 8 సబ్ స్టేషన్లు రావడం జరిగిందన్నారు, వందలకొద్దీ రైతులకు ట్రాన్స్ఫార్మర్లు అందజేయడం జరిగిందన్నారు, అదేవిధంగా రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ సమావేశంలో నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మోతిలాల్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, భూపతి రెడ్డి, యాట నరసింహ, సంజీవ యాదవ్, బాలరాజు, జమ్ముల శ్రీకాంత్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.

## సంక్షేమ ఫలాలను సమిష్టి సహకారంతో లబ్ధిదారులకు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛభారత్ పథకం కింద జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అంతేగాక జిల్లాలో 17,549 మందికి వృద్ధాప్య,వితంతు తదితర పెన్షన్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో వ్యవసాయ శాఖలో ఆరు వేల మంది రైతుల పంట పొలాల మట్టి నమూనాల సేకరించి సాయిల్ హెల్త్ క్రింద హెల్త్ కార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎన్ సి డి కార్యక్రమం కింద మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయడం జరుగుతుందని,బిపి,షుగర్, క్యాన్సర్ లాంటి వ్యాధుల పట్ల పరీక్షలు నిర్వహించి 57,400 మందికి బిపి, 26,000 మందికి డయాబెటిస్ వ్యాధులు ఉన్నట్లు గుర్తించి వారికి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 661 టీవీ వ్యాధిగ్రస్తులకు చికిత్సలు అందజేయడం జరుగుతుందని అలాగే వారికి ప్రతినెల వారి ఖర్చులను మాత్రం మూడు వేల రూపాయలను అందజేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 10 పి హెచ్ సి లు, 57 సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. 3,328 మందికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్సలను అందజేయడం జరిగిందని తెలియజేశారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 12 కేజీబీవీ పాఠశాలల్లో 3994 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో 91% ఫలితాలను సాధించినట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం క్రింద నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫారాలను అందించడం జరిగిందని తెలియజేశారు. శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అలాగే మరుగుదొడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని 255 గ్రామపంచాయతీలు,హాబిటేషన్ లకు ఇంటింటికి నల్లాల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరును అందించడం జరుగుతుందన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద వేసవిలో అవసరం మేరకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్యాంకర్లతో కూడా నీటి సరఫరా చేయడం జరిగిందని, అవసరమైన బోరుబావులను మరమ్మతులు చేయించి నీటిని అందించినట్లు ఆయన తెలిపారు. ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన కింద పెండింగ్‌లో ఉన్న రహదారి పనులు వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సహకారంతో ప్రతిపాదించిన లక్ష్యాలను సాధించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు సంరక్షిస్తున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 40 శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,దిశ కమిటీ సభ్యులు సరిత, గిరిబాబు, శంకర్, రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్భ పాఠశాలను సందర్శించిన హెల్త్ సెంటర్ సిబ్బంది



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో గత వారం రోజుల క్రితం విద్యార్థులకు కొన్ని రకాల అస్వస్థతలు అంటే జ్వరం ,దగ్గు,జలుబు మొదలగు రుగ్మతలతో భాదపడడం జరిగినది .వాటి నివారణ కొరకు వైద్య ఆరోగ్యశాఖ మూడు రోజుల క్రితం వైద్య శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు చికిత్స చేయడం జరిగింది. మరియు దానితోపాటు వ్యాధి నివారణ చర్యలలో భాగంగా ఏసిఎం 5% ద్రవణాన్ని హాస్టల్ లోపల మరియు బాహ్య పరిసరాల్లో పిచికారిచేసి డిసిన్ఫెక్షన్ చేయడం జరిగినది.మరియు విద్యార్థులందరిని తాగునీటిని వేడి చేసి చల్లార్చి తాగేటట్లు సూచన చేయడం జరిగినది .ఈ కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది పి.నారాయణ కమ్యూనిటీ హెల్త్ అఫీసర్ ,వెంకటేశ్,శంకర్ సూపర్వైజర్ లు బుగేష్, చంద్రశేఖర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే దేశంపై అంకిత భావాన్ని పెంపొందించుకోవాలి



**వెల్దండ మేజర్ న్యూస్.** విద్యార్థి దశ నుండి దేశంపై అంకిత భావాన్ని పెంపొందించుకోవాలని. ఏబీవీపీ పూర్వపు విద్యార్థి నా య ం క ు ల ం తంబాలు. అన్నారు. బుధవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో. మండల కేంద్రంలోని. ప్రధాన కూడలి అయిన అంబేద్కర్ విగ్రహం వద్ద . స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి. ఏబీవీపీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 77 సంవత్సరాల నుండి. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం. హక్కుల సాధన కోసం అలుపెరుగని ఉద్యమాలు అంతులేని పోరాటాలు చేస్తూ. విద్యార్థి సమాజానికి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఉపసర్పంచ్. శ్రీనివాస్ రెడ్డి. నాయకులు. జనార్ధన్. ఏబీవీపీ నాయకులు. ఉమేష్. శ్రీకాంత్. హరీష్. శివ. చరణ్. నాగరాజు. శివ. తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**కోడేరు, మేజర్ న్యూస్.** కేజీబీవీ ఉద్యోగులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని మండల కేంద్రంలోని కేజీబీ ఉద్యోగులు బుధవారం డిమాండ్ చేశారు. (పిఎఫ్ ఈ ఎస్ ఐ) గ్రాటివిటీ చట్టాలు అమలు చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉద్యోగులను భర్తీ చేయాలని, అలాగే కనీస పెన్షన్ 9000 అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జరీనా, నారాయణమ్మ, శారద, కల్పన, ఎల్లమ్మ, తిరుపతమ్మ, బంగారమ్మ బుధవారం విరామ సమయంలో తమ డిమాండ్ల సాధనకై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

## ఆగస్టు 15లోపు భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** భూ భారతి రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు భూత్పూర్ మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు రెవెన్యూ దరఖాస్తులను పరిశీలించారు.తహశీల్దార్ కార్యాలయం లో భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారం పై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూత్పూర్ మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులలో 635 మంది భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తు చేసుకోగా వాటిలో 310 మందికి నోటీసులు అందజేశామని తహశీల్దార్ వివరించారు.దరఖాస్తులలో మిస్సింగ్ సర్వే నెంబర్, సాదా బైనామా, తదితర సమస్యలపై దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ కు వివరించారు తెలిపారు. దరఖాస్తులు విచారణ త్వరగా పూర్తి చేసి పరిష్కరించాలని సూచించారు.సమావేశంలో తహసీల్దార్ కిషన్, నాయబ్ తహసీల్దార్ గీత, ఆర్ఐ వెంకటేష్, రెవిన్యూ సిబ్బంది, ఉన్నారు.

## నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కొత్తపల్లి మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లాలోని కొత్త మండలాలైన గుండుమాల్, కొత్తపల్లి ఇంటి గ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ. 8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా గుండుమల్ పిహెచ్ సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని వేగంగా పనులు చేయించాలని అధికారులను ఆమె ఆదేశించారు. తర్వాత కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కొనసాగుతున్న కొత్తపల్లి మండలం ఇంటి గ్రేటెడ్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. మండ ల కాంప్లెక్స్ బేస్ మెంట్ కంటే ఇటీవల వేసిన బీటీ రోడ్డు ఎత్తు కావడంతో కాంప్లెక్స్ భవనం కిందకు అవుతుందని, రోడ్డుకు సమాన ఎత్తులో కాంప్లెక్స్ భవన బేస్ మెంట్ ను పెంచాలని అధికార పార్టీ నాయకులు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారిని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బేస్ మెంట్ ఎత్తు పెంచడం వీలవుతుందా అని పంచాయ తీరాజ్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం ఎత్తు పెంచడం కుదరదని అధికా రులు స్పష్టం చేశారు. సమీ పంలోనే చెరువు ఉందని, ఆ చెరువు నీళ్లు కూడా మండల కాంప్లెక్స్ ఆవరణలోకి వచ్చే అవకాశం ఉందని నాయకులు చెప్పడంతో స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ అధికారుల రిపోర్ట్ తీసుకోవాలని, పంచాయతీ రాజ్ ఉన్నతాధికా రులకు ఈ విషయాన్ని తెలిపి పరిష్కార మార్గం చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జూనియర్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన.. కొత్తపల్లి మండలం భూనీడ్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఆవరణలో కొనసాగు తున్న కొత్తపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెరగాలని, నిర్మిత గడువు లోపు కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. భూనేడు జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం అప్పుడే ప్రారంభం కావడంతో విద్యార్థుల వద్దకు వెళ్లిన కలెక్టర్ భోజనం నాణ్యతగా ఉందా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారంలో ఎన్ని సార్లు గుడ్లు ఇస్తున్నారని ఆరా తీశారు. పాఠశాలలో గతేడాది ఉత్తీర్ణత శాతం కంటే ఈ సారి మెరుగు పరచాలని హెచ్ఎంకు సూచించా రు. పాఠశాలలో ఈ సారి విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందని ప్రశ్నించగా గతేడాది 426 మంది విద్యార్థులు ఉండగా ఈ సారి 438 మంది విద్యార్థులు ఉన్నారని హెచ్ఎం కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కొత్తపల్లి, గుండుమాల్ తహాసీల్దార్లు జయ రాములు, భాస్కర స్వామి, గుండుమల్ ప్రత్యేక అధికారి రెహామాన్, పీఆర్డీఈ విలోక్, ఆయా మండలాల ఎంపీవోలు, సంబధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల బలోపేతం కావాలి, ఆర్థికంగా ఎదగాలి

### - ఏపిఎం శ్రీహరి



**లింగాల బీమేజర్ న్యూస్:** మహిళా సంఘాలను బలోపేతం చేసుకుంటూ పొదుపు చేసుకుని తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఏపిఎం శ్రీహరి మహిళా సంఘాలకు సూచించారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు లింగాల ఒకటవ గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను చైతన్య పరుచుతూ వారి జీవితాలలో వెలుగు తెచ్చేందుకు మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే కుటుంబం తద్వారా సమాజం పురోభివృద్ధి చెందుతుందనిఅన్నారు. గ్రామ సంఘాలు తరచుగా సమావేశమయ్యి సంఘాల నిర్మాణం వాటి పరిస్థితులు, ఉపాధి, పొదుపు పథకాలపై చర్చించుకోవాలని సూచించారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటూ ప్రభుత్వ కార్యకలాపాలలో మహిళలను భాగస్వాములను చేస్తూ మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. మహిళలను ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. గ్రామ మహిళా సంఘ బలోపేతానికి కృషి చేసిన మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీహరి, సిసి రామకృష్ణ, శంకర్ లాల్, చందులాల్, అకౌంటెంట్ రవి గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, ప్రధాన కార్యదర్శి గీత, కోశాధికారి పెంటమ్మ, వివో యశోద తదితరులు పాల్గొన్నారు.

## మాతృ భూమికి సేవ చేయడం విద్యార్థులుగా మన అందరి బాధ్యత

### - శ్రీరామ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి నగరంలో మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగరంలో ఉన్న అన్ని కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీరామ్ మాట్లాడుతూ 1949 జులై 9 నాడు ఢిల్లీ యూనివర్సిటీలో విద్యార్థిని విద్యార్థులతో ప్రారంభమై నేడు ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు ఎ సమస్య వచ్చినా వేంటనే పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుంది అలాగే ఈ దేశం కోసం స్వాతంత్ర్యం రాకముందు ఎంతో మంది చనిపోతే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా దేశం కోసం 44మంది కార్యకర్తలు జాతీయ జెండా కోసంతుపాకీ గుండుకు గుండేను అడ్డుపెట్టి జాతీయ వాదం కోసం ( ఆర్ఎస్ యు ) గుండాలకు వ్యతిరేకంగా పోరాడి భరతమాత కాళ్ళ దగ్గర పుష్పాంజలి లాగా వాళ్ళ తలలను సమర్పించారని విద్యార్థి పరిషత్ కార్యకర్తలు మాత్రమే ఈ దేశం కోసం ఏత్యాగానికైనా వెనుకాడరు అని అలాగే ఇందిర గాంధీ 1975లోఎమర్జెన్సీ విధించి నప్పుడు ఎమర్జెన్సీ వ్యతిరేకంగా ఉద్యమం చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల, నగర కార్యదర్శి జ్ఞానేశ్వర్, సిద్దు, శశాంక్, విష్ణు, నేహా సాయి, రిషి,మురళి, ప్రవీణ్, శంకర్, చరణ్, సుమన్, నందు, పరమేశ్, చింటు, గణేష్, భాను , చందు భారత్,శివ సాయి,మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్నగర్, మేజర్న్యూస్:** ఎంపిడిఓ లు, పంచాయతీ సెక్రెటరీలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఎంపిడిఓ లు, ఎ.పి.ఎం.లు, పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన వెబ్ఎక్స్, సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని. వన మహోత్సవం కార్యక్రమం కోసం గుంతలు వందకు వంద శాతం చేయాలని. ప్లాంటింగ్ కోసం సిద్ధంగా ఉంచాలని. పామ్ ఆయిల్ పంట ఏర్పాటు చేసేందుకు స్థలాలను అగ్రికల్చర్ అధికారులతో గుర్తించాలని, ఆయిల్ పామ్పంట ఏర్పాటుచేసే విధంగా రైతులను ప్రోత్సహించా లని, ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పామ్ పంట ఏర్పాటు చేయాలని. ఎంపిడిఓ లు మండల సమాఖ్య, గ్రామ సంఘం ల లో పాల్గొనాలి. గ్రామంలో శానిటేషన్, ఇతర సమస్యలను పరిష్కరించాలి. ఇందిరా మహిళ శక్తి సంబరాలు మూడు నియోజకవర్గాల వారిగా కళజాత చే డి.ఆర్.డి.ఓ. వారికి షెడ్యూలు ఇవ్వడం జరిగిందని, ఎంపిడిఓలు కళజాతను సమన్వయంతో ఇందిరా మహిళ శక్తి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలని. పెన్షన్లు, డెత్, స్పౌస్ కేసులు, పెర్మనెంట్ మైగ్రేషన్ వంటివి ఎప్పటికప్పుడు పరిశీలించి పెండింగ్ లో ఉండకుండా చూడాలని పంచాయతీ సెక్రెటరీలను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 10,410 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, అందులో ఐదు వేలు మాత్రమే మార్క్ ఔట్ అయ్యాయని, వందకు వంద శాతం మార్క్ ఔట్ చేసి బేస్మెంట్ పూర్తి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లకు సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, డి.ఆర్.డి. ఎ. నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, డి.పి.ఓ. పార్థసారథి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎంపిడిఓ లు, ఎ.పి.ఎం లు, పంచాయతీ సెక్రెటరీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి

### - కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్




**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండల రెవెన్యూ కార్యాల యంలో అధికారులు సమయపాలన పాటించడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు. ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయపు తలుపుకు వినతి పత్రాన్ని ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని సామాన్య ప్రజానీకం తమ సమస్యల కోసం ఎమ్మార్వో కార్యాలయానికి వస్తే ఎమ్మార్వో గాని ఉపతహసిల్దార్ గాని మధ్యాహ్నం 12 గా వస్తున్న ఎవరూ లేకపోవడం ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు తమ వ్యక్తిగత పనులు వదులుకొని రెవెన్యూ కార్యాలయంలో ఉండే సమస్యల కొరకు ఎన్నో వ్యాయాప్రాసాలు ఓర్చి వందలాదిమంది రెవెన్యూ కార్యాలయానికి వస్తే అధికారులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు జిల్లా కలెక్టర్ ఇలాంటి సమస్యలపై ప్రత్యేక చొరవ చూపాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు పెండింగ్లో ఉన్న రేషన్‌కార్డుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సుల్తాన్, అంబేద్కర్, ఆంజనేయులు, రాము, కురుమయ్య, రమేష్ పాల్గొన్నారు.

## మెనూ ప్రమాణాలను పాటించాలి

### - మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థినీలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన లింగాల లోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని రైస్ స్టాక్ పాయింట్ ను, తరగతి గదుల పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత పరిశీలించారు. బోధన సిబ్బందితో సమావేశ మై పలు సూచనలు చేశారు. విద్యార్థినిలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని అన్నారు. విద్యార్థినిలు ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచుకొని వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాల శుభ్రత గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు డిజిటల్ థర్మామీటర్ అందజేత



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బాపన్ పల్లి గ్రామానికి చెందిన అవుటి గంగాధర్ అపోలో హాస్పిటల్ హైదరాబాద్ లోని అమీర్ పేట్ బ్రాంచ్ లో సీనియర్ మేనేజర్ గా పనిచేస్తున్నారు.చాలా రోజుల తర్వాత ఆయన తన సొంత గ్రామానికి వచ్చి,ఆయన తన మంచి మనసుతో ప్రభుత్వ పాఠశాలలకు దామరగిద్ద, బాపన్ పల్లి, క్యాతన్ పల్లి పాఠశాలలకు ఉచితంగా ఆటోమేటిక్ సెన్సార్ తో కూడిన డిజిటల్ థర్మామీటర్లను అందించారు. ఈ డిజిటల్ పరికరాలు అందజేసిన అపోలో హాస్పిటల్ సీనియర్ మేనేజర్ గంగాధర్ ని పలువురు అభినందించారు.

## నేడు స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో వ్యాస పూర్ణిమ సందర్భంగా ఈ నెల 10న స్నేహ మిత్ర మండలి ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మిత్రమం డలి అధ్యక్షుడు డాక్టర్ డి.మదన్ మోహన్ రెడ్డి ఒకప్రకటనలోతెలిపారు.రక్తదాన శిబిరం లో అందరూ భాగస్వామ్యులు కావాలని రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని కోరారు. అలాగే ఇప్పటి వరకు 25 సార్లు రక్త దానం చేసిన వాటిని సన్మా నిస్తున్నట్లు తెలిపారు 25 సార్లు రక్త దానం చేసిన వారు స్నేహ మిత్ర మండలి నీ సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని మా సన్మానం పొందాలని కోరారు.

## వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలంలోని వడ్వాట్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి సహకారంతో రామ్‌రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో వడ్వాట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 80మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా35 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్‌కు ప్రత్యేక వాహనంలో తరలించారు. వడ్వాట్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలైన పర్మం దొడ్డి, మంది పల్లి %ఒ%అదవి సత్యారం ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏ. రవికుమార్ వ్యవస్థాపకులు వాకిటి శ్రీరన్న సేవా సమితి వారు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్, కృష్ణ%ఒ% మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులచెబుతున్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్, మహమ్మద్ అఫ్రోజ్, నరసింహ, సాదిక్ వీరితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమూర్తి, రవీందర్, చిన్న కిష్టప్ప, గోపాల్ రెడ్డి, జానప్ప, కళ్యాణి, డబ్బా రాములు, రాఘవరెడ్డి, రాములు, ఈదప్ప లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యం గౌడ్, ఖాజా మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అనుచిత వాక్యాలు సరైనవి కావు

### - మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్




**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** అసెంబ్లీ ఎన్నికలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గెలుపు గెలుపే కాదని మరో మారు గప్పత్ గెలుపేనని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుంద్రాతి వామన్ గౌడ్ అన్నారు. గప్పత్ ఎమ్మెల్యే అంటే అది చెడ్డ మాట కాదని మనుషులను, తికమక పెట్టి అవేవో కార్డులు,పత్రాలన్నిచ్చి మోసం చేసి గెలిచిన గెలుపును గప్పత్ అన్నారు. అంటేఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు మహాలక్ష్మి పేరుతో 2500 ఇచ్చారా? పింఛను 4 వేలకు పెంచారా అని ప్రశ్నించారు. అభివృద్ధిపై కాంగ్రెస్ చర్చకు సిద్ధమేనా? చర్చకు కొత్తకోట చౌరస్తాకు రావాలని సవాలు విసిరారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పై ఎమ్మెల్యే జిఎంఆర్ అనిచిత వ్యాఖ్యలు సరికావన్నారు. నియోజకవర్గానికి గతంలో ఎమ్మెల్యేగా కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. 30 పడకల ఆసుపత్రి , సీసీ కుంట కురుమూర్తి వద్ద 40 కోట్లు, జంగమయ్య పల్లి, వర్ని బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యే గా ఆల వెంకటేశ్వర్ రెడ్డి దేనని గుర్తు చేశారు. అంతేకాక ఆల వెంకటేశ్వర్ రెడ్డి తండ్రి రాజకీయ, గుత్తేదారు గా ప్రజలకు ఉన్న అనుబంధాన్ని నేపథ్యాన్ని గుర్తు చేశారు. ప్రశ్నిస్తే కార్యకర్తలపై పోలీసుల కేసులు పెడుతూ ఇబ్బంది పెట్టడం పట్ల పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. తరచు నల్లమట్టిపై మాట్లాడడం సిగ్గుచేటని నల్ల మట్టి ప్రాజెక్టుల పటిష్టతకు తరలించడమే తప్ప ఎక్కడ లాభ ప్రేక్ష లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుత ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలన్నారు. గతంలో వేసిన శిలాఫలకాలకు మరో సారీ శిలాఫలకాలు వేయడమే తప్ప అభివృద్ధి లేదన్నారు. 30 పడకల ఆసుపత్రికి గత అంచనాలకు 10 లక్షలు పెంచి వచ్చిన మంత్రితో మరోసారి శిలాఫలకం వేశారన్నారు. అద్దాకుల మండలం కన్మనూరు వద్ద బెంజిలతో ఇసుక రవాణా చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సాగదీస్తున్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ సత్తా చాటి మెజార్టీ స్థానాలు ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్ ,మాజీ సిడిసిచైర్మన్ చెన్నకేశవరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలి

### - ఐసీఈయూ హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు వీరాజేశ్వర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ బ్యాంకులను, ఇన్సూరెన్స్ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని ఐసీఈయూ ( ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ) హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు వి.రాజేశ్వర్ అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మహబూబ్ నగర్ ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో జరిగిన నిరసన సభలో ఆయన మాట్లాడారు. జిల్లా కోఆపరేటివ్, యూనియన్ , కెనరా బ్యాంకుల ఉద్యోగులు, నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడం సరికాదని, ఎల్ఐసిలో పెట్టుబడులను ఉపసంహరించ కూడదని డిమాండ్ చేశారు. సామాన్య ఖాతాదారులపై సర్వీస్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేసారు.ఎన్ పి ఎస్, యుపిఎస్‌లను రద్దుచేసిపాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలని ,అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, కార్మిక చట్ట సవరణను ఆపాలని నినదించారు సిఐటియు రాష్ట్ర నాయ కులు కిల్లె గోపాల్, ఎస్ఎఫ్‌బ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు, బ్యాంకు ఎంప్లా యిస్ కో ఆర్డినేషన్ ప్రెసిడెంట్ జెట్టి రాజేష్, సెక్రటరీ పి.తిరుమల్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ ఇమ్మానుయేల్, కో ఆపరేటివ్ బ్యాంకు జిల్లా సెక్రటరీ బి.రవి కుమార్,ఎల్ఐసి ఉద్యోగుల రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ సభ్యులు పి.రామ్ మోహన్ రావు, ఐసీఈయూ బ్రాంచ్ సెక్రటరీ కరుణాకర్ గౌడ్, సాయిబాబా, ఆనందం, నారాయణ్ నాయక్, ఇష్తాక్ అలీ, శంకర్, సత్యనారాయణ, ప్రవీణ, ప్రియన్న, శ్రీనివాస్, ఖదీర్, కృష్ణకాంత్, రాజేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా దాతలకు సన్మానం



**కోయిలకొండమేజర్:** మండలంలో ఉన్న కేశవాపూర్ గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సహకారం అందించిన దాతలకు ఉపాధ్యాయులు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానం పొందిన దాతలు దేవరాం నాయక్, సరోజా, లలితా, శ్రీశైలంలకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సామాజిక సేవాకర్త దేవరాం నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో మంచి ఉద్యోగాలు వచ్చాయని తెలియజేశారు. విద్యార్థులు చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమ్మర్ నరేష్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నాగర్‌కర్నూల్ జిల్లా టియుడబ్ల్యూజె నూతన కార్యవర్గం

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** టియుడబ్ల్యూజె (ఐజేయు) నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని రూబీ గార్డెన్స్ లో జరిగిన నాగర్ కర్నూల్ జిల్లా నాల్గవ మహాసభలో జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఎన్నికల అధికారిగా సంఘం నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యుడు మల్యాల బాలస్వామి, రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ ఆధ్వర్యంలో ఈ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా పి.విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా విజయ్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసులు, బాలరాజు, ముబిన్ ఖాన్ లు కార్యదర్శిగా సురేష్, సంయుక్త కార్యదర్శిగా యాదయ్య, కృష్ణయ్య ,రమేష్, వినోద్ కోశాధికారిగా పండరి శ్రీధర్, ప్రచార కార్యదర్శిగా చీకిరాల పట్టాభితో పాటు కార్యవర్గ సభ్యులుగా రవీందర్, బాలరాజు, రాజు, నిరంజన్, నారాయణ, శ్రీనివాసులు, మల్లేష్, భాస్కర్, నాగేంద్రం, ఖాదర్ బాషా, రాజేష్, రాజవర్ధన్, ప్రసాద్, వెంకటేష్, రమణ కుమార్, శ్రీను బాబులను జిల్లాలోని టి యు డబ్ల్యూజె ఐజేయు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది


జిల్లా అధ్యక్షుడు పి విజయ్ కుమార్


జిల్లా కార్యదర్శి: సురేష్



అధ్యక్ష కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం



నాగర్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గం

# ప్రజల ఆరోగ్యాలను కాపాడిందుకే ఉచిత వైద్య శిబిరాలు

## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యాలను కాపాడేందుకే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కల్వకుర్తి పట్టణం లోని సికెఆర్ గార్డెన్‌లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం 5వ రోజు విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 52 మందికి కంటి శుక్లాల సర్జరీ నీ విజయవంతంగా వైద్యులు పూర్తి చేశారు. ఐదవ రోజు 1000 మందికి పైగా కంటి వైద్య శిబిరాన్ని సందర్శించగా అందులో 700 మందికి కంటి పరీక్షలు వైద్యులు నిర్వహించారు, 35 మంది కంటి శుక్లాల సర్జరీకి ఎంపికయ్యారు, 350 మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు, ఈ కంటి వైద్య శిబిరాన్ని సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి పేషంట్లతో మాట్లాడారు, ఒక వ్యక్తి కంటి చూపు, ఒక కుటుంబాన్ని నడిపించే వెలుగవుతుందన్నారు, ఈ మధ్య కాలంలో కంటి సర్జరీలు, కంటి పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న విషయమన్నారు, ప్రతి కుటుంబంలో ఆర్థిక పరిస్థితుల మూలంగా కంటి వైద్యం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఉద్దేశ్యంతో ప్రతి పేదవాడికి కంటి సమస్యను పరిష్కరించే సంకల్పంలో బాగంగానే ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని సుంకి రడ్డి పేర్కొన్నారు, ఐదు రోజులుగా 4000మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 2900కి పైగా కంటి పరీక్షలు నిర్వహించామన్నారు, వారిలో 155 మంది పేషెంట్లను కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయడం జరిగిందని, 1550కి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని సుంకిరెడ్డి తెలిపారు, మరో రెండు రోజులు(శుక్రవారం వరకు) సమయం ఉందని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకొని తమ కంటి సమస్యలు తొలగించుకునే ప్రయత్నం చేయాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయ డా,అలెక్స్ తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవెందర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

## - బిడీ 82 కాలువను పరిశీలిస్తున్న కల్వకుర్తిమాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



**చారకొండ: మేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని జూపల్లి శివారులోని కేఎల్ఐ డీ 82 కాలువను రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ పరిశీలించారు. ఈసందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ హయంలో కేసీఆర్ ప్రాజెక్టుల కోసం రూ.35 వేల కోట్ల నిధులు కేటాయించి రూ.27.500 కోట్లతో ప్రాజెక్టులు పూర్తి చేశారని గుర్తు చేశారు. ఈప్రాంత బిడ్డ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.రైతుల బాధలు, సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కల్వకుర్తి మహాత్మగాంధీ ఎత్తిపోతల పథకానికి గత ప్రభుత్వాలు 25 టీఎంసీలు మాత్రమే కేటాయించిందని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత 25 లక్షల 50 వేల ఎకరాలకు కాదని 4 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెంచడం జరిగిందని అన్నారు. 25 టీఎంసీలకు బదులు వ రో 15 టీఎంసీలు పెంచి 40 టీఎంసీ నీరు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కి కేటాయించడం జరిగిందని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి ముఖ్యమంతిం కేసీఆర్ అధికారం లోకి వచ్చినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా వలసల, ఆకలి జిల్లా అని రైతులు మొత్తం పల్లెలను విడిచి పట్టణాలకు వలసలు వెళ్తున్నారని గుర్తించి పాలమూరు జిల్లాను సశ్యశామలం చేయాలని సుమారు 20 లక్షల ఎకరాలకు డిటేడ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) తయారు చేసి రూ.3.600 కోట్లు కేటాయించి కాలువలను తవ్వించి చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వడానికి కేసీఆర్ నిర్ణం తీసుకొన్నారని అన్నారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కింద 4 లక్షల ఎకరాలకు సాగునీరు రాబోతుం దని అన్నారు. వరదల వల్ల పారజెక్టులు, కాలువలు నిండిపోయాయని మాజీ మంత్రి హరిష్ రావు ప్రాజెక్టుల ద్వారా రైతంగానికి సాగునీరు విడుదల చేయాలని ప్రెస్మీట్ పెట్టి 36 రోజులు గడుస్తున్న ప్రభుత్వం స్పందించకపోతే లో మంది రైతులతో కలిసి కృష్ణానది పైన ఉన్నటువంటి గేట్లను ఓపెన్ చేసి నీరు వదులుతామని ప్రభుత్వానికి హరిష్ రావు సవాల్ చేశారని గుర్తు చేశారు. కేఎలఐతో పాటు పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను వెంటనే చేపట్టి రైతంగానికి పూర్తి స్థాయిలో సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జూపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కడారి వీరయ్య, అంకిళ్ల మైసమ్మ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎదిరే రవిందర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కలమండల జగపతి, వెల్దండ మాజీ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, నాయకులు పెద్దయ్యయాదవ్, తిరుపతయ్యచారి, భిక్షపతి, వెల్దాల వెం కటేష్, శేఖర్ రెడ్డి , రామస్వామి, బిక్షన్, వెంకటయ్యగౌడ్, శ్రీరాములు, రియాజ్, ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తిపీఠంలో నేడు గురు పౌర్ణమి ఉత్సవాలు



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శక్తి పీఠంలో గురువారం గురుపౌర్ణమి ఉత్సవాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు పూజశ్రీ డాక్టర్ స్వామి శాంతానంద పురోహిత్ తెలిపారు. స్వామి శాంతనంద సభ మండపంలో సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాగా సాయంత్రం 6 గంటలకు శ్రీ వేద వ్యాస మహర్షి పూజా కార్యక్రమం, గురుపూజోత్సవం, శక్తిపీఠం మార్గదర్శకులు ఆధ్యాత్మిక గురువులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ యజ్ఞ నారాయణ పురోహిత్ వారికి పాదపూజ,గురువందన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 8-30 గంటలకు శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజశ్రీ డాక్టర్ స్వామి శాంతానంద పురోహిత్ అనుగ్రహ భాషణము, 9 గంటలకు వేదాశీర్వచనం ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ధ్యాగ దొడ్డి, నాగర్ దొడ్డి, నెట్టెంపాడు, మొదలగు పాఠశాల లను ధరూర్ మండల ఎంఈఓ రవీంద్ర బాబు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. సందర్భంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని రుచి శుభ్రతతో కూడిన భోజనం వడ్డించాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించడం జరిగింది. మధ్యాహ్నం భోజనంలో వారానికి మూడు గుడ్లు కచ్చితంగా పెట్టాలని, మరియు ఆహారాన్ని వేడిగా విద్యార్థులకు వడ్డించాలని మరియు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని పాటించాలని, అలాగే ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మరియు పాఠశాల లో బేస్ లైన్ మరియు ఎఫ్ ఆర్ ఎస్ 100% రోజు పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది.

## ఉద్యానవన విద్యార్థులు సివిల్ సర్వీసుకు కూడా ప్రిపేర్ కావాలి

- మంచి ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లుగా ప్రజలకు సేవ చేయాలి
- డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన యూనివర్సిటీ డీన్ డా : జె చీనా
- ఉద్యానకళాశాల మోజర్లలో 18వ వార్షికోత్సవ వేడుకలు



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ఉద్యాన కళాశాల మోజర్లలో మంగళవారం 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డాక్టర్ జె. చీనా, డీన్ఆఫ్ అర్టికల్చర్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు మాట్లాడుతూ ఉద్యాన విద్యతో పాటు సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అయ్యి ఒక మంచి ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్ కావాలని విద్యార్థులకు సలహా ఇచ్చారు అదేవిధంగా విద్యార్థులు అన్యువల్ డే సందర్భంగా నృత్యాలతో అలరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ కళాశాల యొక్క విద్యార్థుల ప్రతిభను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు బోధన బోధకులు సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు

## ఇందిర మహిళా శక్తి సమావేశాలు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ మహిళల జీవన ప్రమాణాలు ఆర్థిక అ భి వృ ద్ధి కి పెంపొందించడానికి ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ శిక్షణలతో పాటు లోన్స్ మంజూరు చేసి మహిళల అభివృద్ధికి తోడ్పడుతుందని మండల సమైక్య అధ్యక్షురాలు లలితమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మండల సమైక్యకు మంజూరు చేసిన బస్సు ద్వారా మహిళా సమాఖ్య కు ఆర్థిక అభివృద్ధి కి తోడువడుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏపిఎం తిరుపతయ్య సీసీలు మల్లయ్య అంతయ్య వివిధ గ్రామాల వీవోలు మహిళా సంఘాల లీడర్లు పాల్గొన్నారు

## ఫైనాన్షియల్ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం గోవిందా హల్లి గ్రామంలో ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా చేపట్టిన జన సురక్ష క్యాంపియన్ లో భాగంగా ఈ యొక్క కార్యక్రమాన్ని జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన మరియు సైబర్ క్రైమ్ నేటి సమాజంలో మన ఊరు ముచ్చట్లు అనే వాట్సాప్ గ్రూపులో పీఎం కిసాన్ లింకులు పంపించడం వల్ల చాలామంది దాన్ని యాక్సెప్ట్ చేస్తున్నారు. ఇంకా కొందరు పాత పౌరులను కేజీ చక్కరకు మరియు పాత సామాన్లకు వేయడం జరుగుతుంది అలాంటప్పుడు అవి ఒక మూటగా ఏర్పడి దాన్ని కలెక్ట్ చేసి వేరే దేశాల వారికి పంపడం జరుగుతుంది కావున అప్రమత్తంగా ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనాపురం ఫీల్డ్ ఆఫీసర్ మరియు పంచాయతీ సెక్రెటరీ ఎఫ్ఎల్సి శైలజ, వస్తానయ్య బీచుపల్లి గోవింద హల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ పంట విస్తీర్ణం పెంచాలి: జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదిక నాగవరం నందు ఆయిల్ ఫామ్ పంట రైతులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచాలని వ్యవసాయ విస్తరణ అధికారులను కోరడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 2025 సంవత్సరానికి 3500 ఎకరాల ఆయిల్ పామ్ రైతులను గుర్తించాలని కోరడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ,ఉద్యాన మరియు ప్రీయునిక్ కంపెనీ సంయుక్తంగా 3500 ఎకరాల లక్ష్యం అధిగమించాలని కోరడం జరిగింది. కొత్తకోట మండలం సంకిరెడ్డిపల్లి గ్రామంలో ప్రీయునిక్ ఆయిల్ పామ్ కంపెనీ వచ్చే సంవత్సరం అందుబాటులో ఉంటుందని వీలైనంత ఎక్కువగా మంది రైతుల్ని ఆయిల్ ఫామ్ పంట సాగు వైపు ప్రోత్సహించాలని కోరడం జరిగింది. అనంతరం ఫార్మర్ రిజిస్ట్రీ వీలైనంత తొందరగా పూర్తి చేయాలని విస్తరణ అధికారులను ఆదేశించడం జరిగింది మరియు నానో యూరియా మరియు నానో డీఏపీ వాడకం గురించి వ్యవసాయ అధికారులు మరియు విస్తరణ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీఏలు దామోదర్ గౌడ్ తిప్పేస్వామి వివిధ మండల వ్యవసాయ అధికారులు మరియు విస్తరణ అధికారులు పాల్గోన్నారు.

## ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ మైదానంలో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమ్రాబాద్ ఏబీవీపీ బాగ్ ప్రముఖ నోముల అక్షిత్ గౌడ్ మాట్లాడుతూ దేశభక్తికి జాతీయ శక్తికి మారుపేరు జ్ఞానం శీలం ఏకత సిద్ధాంతంతో వివేకానందుని ఆశయాలతో విద్యకు అండగా విద్యార్థికి అండదండగా దేశ పునర్నిర్మాణమే తమ ఎజెండాగా నేటి విద్యార్థి రేపటి పౌరుడై వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం అనే మహా యజ్ఞ కార్యాన్ని నిర్మిస్తున్న జాతీయవాద బావలతో సమాజానికి పరిచయం చేసిన మన అందరి మాతృ సంస్థ దేశ వ్యాప్తంగా సర్వవ్యాపి సర్వస్పర్శగా విస్తరిస్తున్న ఏబీవీపీ సామాజిక రుగ్మతలను రూపుమాపి దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం అభినందనీయం అని యువకులంతా విద్యార్థిని విద్యార్థులు దేశ సేవలో సామాజిక లక్ష్యాల సాధనలో నిమగ్నం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ విద్యార్థులు గంగిశెట్టి నాగరాజు, గోలి లింగం, బొడ్డుపల్లి శ్రీనివాస్, నోముల పరమేష్ గౌడ్, జబ్బు కృష్ణ, యాదవ్ నోముల, రమేష్ గౌడ్, రాము యాదవ్, రాసమోల సాయి, నోముల శంకర్ గౌడ్, ఎలిజాల శరత్, లోకేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### - నూతన సాంకేతిక వ్యవస్థ పై అవగాహన కలిగి ఉండాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్




**దామరగిద్ద మేజర్ న్యూస్:** వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ దామరగిద్ద పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీని పోలీస్ స్టేషన్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకొని పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లోని పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పనితీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని,వాటిని ఏవిదంగా పరిష్కరించాలని సూచనలు చేశారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలను ప్రతిరోజు విధిగా సందర్శించాలని సూచించారు. అనంతరం స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ 24ఠ7 నిరంతరంఅప్రమ త్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాన్ని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలి అని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి అని అన్నారు.ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు స్పందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, బిట్లు, పెట్రోలింగ్ పగడ్బందీగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరు సాంకేతిక వ్యవస్థను సద్వినియోగం చేసుకొని, నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. డీఎస్పీ ఎన్ లింగయ్య, సీఐ శివశంకర్, ఎస్సై రాజు, పోలీసు సిబంది ఉన్నారు.

## సర్కార్ బడిలోనే తన ముగ్గురు పిల్లలను చేర్పించిన ప్రధానోపాధ్యాయులు




**కృష్ణ మేజర్‌న్యూస్:** ఒక తండ్రిగా తన కుమారులను ఉన్నతమైన విద్య సంస్థల్లో చేర్పించి వారికి ఉన్నతమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో లక్షల వెచ్చించి మరి కార్పొరేట్ పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన విద్యా భోధన అందిస్తున్న ఈ రోజుల్లో తమ స్వగ్రామంలో తాను చదివిన ప్రభుత్వ పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ.తన ముగ్గురు పిల్లలను సర్కార్ బడిలోనే చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. నేటి సమాజంలో ఇలాంటివారు ఉండటం చాలా అరుదు. అలాంటిదే మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని కున్సి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నల్లే శివరాజ్ విధులు నిర్వహిస్తూ జూన్ 30 సోమవారం తన చిన్న కుమారుడు, కుమార్తెను ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. అదేవిధంగా బుధవారం కున్సి పీఎం జడ్పీ హైస్కూల్ లో తన పెద్ద కుమారుడు నల్లే ఉజ్వల్ ను చేర్పించి మండల వ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా నిలిచి తన ఉపాధ్యాయు వృత్తికే గౌరవం తెచ్చారు. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానోపాధ్యా యురాలు సంతోషి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య వ్యవస్థ పై ఆయనకున్న నమ్మకం, విశ్వాసం సేవా దృక్పథానికి నిదర్శమని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా మాత్రమే కాకుండా బాధ్యతయుతమైన తండ్రిగా ఆయన తీసుకున్న స్ఫూర్తి దాయక నిర్ణయమని, సర్కార్ బదులపై సమాజం లో మరింత విశ్వసాని బలపరుస్తుందన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు సమాజంలో నూటికి ఒక్కరూ ఉంటారన్ని, ప్రస్తుత సమాజానికి ఇలాంటి వారు అవసరమన్నారు. ఆనంతరం ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ ను జడ్పీ పాఠశాల బృందం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. నాణ్యమైన విద్య అందించే సామర్థ్యం కేవలం సర్కార్ బడిలోనే సాధ్యమని ప్రతి ఒక్కరూ విశ్వాసం, నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని నల్లే శివరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు నరేందర్, నర్సిములు, ఖాసీం ఆలీ, నర్సిములు, భారతి ,సౌమ్య, అనిత ,అశోక్, అమృత ,ప్రియాంక, సుప్రజ, నాగేష్, పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం : దర్గా ముతవల్లీ షేక్ సైఫోద్దిన్ ఖాద్రీ



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 15వ తేదిన జిల్లా కేంద్రం రామయ్యబౌలీలో హజ్రత్ షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ దర్గా, షేక్ అబ్దుల్ రెహమాన్ హుస్సేన్ షా ఖాద్రి షర్ఫి ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముతవల్లి షేక్‌సైఫోద్దిన్ ఖాద్రి తెలిపారు. జిల్లా కేంద్రం రామయ్య బౌలిలోని కమ్యూనిటీహాల్లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 15న అసర్ నమాజ్ అనంతరం నాతే షరీఫ్ కార్యక్రమం ఉంటుందని, రాత్రి 7 గంటలకు గంథోత్సవ వేడుకలు ఉంటాయని తెలిపారు. రాత్రి 8 గంటలకు అల్మాస్ ఫంక్షన్ హాల్ లో 10వ ధార్మిక సభ ఉంటుందని తెలిపారు. వేడుకల్లో హైదరాబాద్ కు చెందిన సయ్యద్ మహ్మద్ రఫీయోద్దీన్ హుస్సేని, సయ్యద్ మహమూద్ హుస్సేని, సయ్యద్ మహమ్మద్ కాజం మొహియుద్దీన్ మహ్మద్ అబ్దుల్ మొయిజ్ , డాక్టర్ అబ్దుల్ మొహిమిన్ హుస్సేనీ, ఇస్తేకార్, కర్నూల్ కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని తదితర ధార్మిక వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు. సమావేశంలో మహ్మద్ మజహార్ షరీఫ్, జహంగీర్ పాష ఖాద్రీ , మహమ్మద్ అబ్దుల్ ఖాద్రి, ఆసిఫ్ ఖాద్రీ షర్ఫీ, మహ్మద్ ఫహిముద్దీన్, మహమ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ ఇద్రిస్, మహమ్మద్ పర్వేజ్, మహమ్మద్ అమీర్ షర్ఫీ, మహమ్మద్ ఓవేజ్ పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాలను బలోపేతం చేద్దాం

### - సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రతి ఒక్కరు సహకరించి సహకార సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న గార్లపాడు గ్రామపంచాయతీలో ఉన్న సింగిల్ విండో కార్యాలయంలో సంఘ0 సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకారశాఖ అధికారి శంకరాచారి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలో ఉన్న రైతులు ఎఫ్‌పిఓలో ఒకరు ఒకరి నుంచి 2000 రూపాయలు చెల్లించి ఖాతా తెరవాలని ఆయన కోరా రు. 750 పి ఎస్ఎస్‌సి నుంచి సభ్యులుగా చేర్పిస్తే ప్రభుత్వం 15 లక్షల రూపాయలు వాటాదనంగా అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి రైతు ఒక్కరి ఒక్కరు 2000 రూపాయల చొప్పున కట్టి వాటాదనం పొందగలరని తెలియ జేశారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు మండలంలో ఉన్న అంకిళ్ల గ్రామపంచాయతీలోని మార్కెటింగ్ గోదాం దగ్గర ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో అధికారులు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ వీరభద్రయ్య ,సూపర్డెంట్ భాషన్న,సీఈఓ శ్రీరామ్, డైరెక్టర్లు ఆశన్న గౌడ్ ,శేఖర్ రెడ్డి ,గొల్ల వెంకటయ్య, గోపాల్ నాయక్ ,సింగిల్ విండో సిబ్బంది మంగ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపూర్ణిమకు ముస్తాబైన అమృత సాయి మందిరం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గురుపూర్ణిమ సందర్భంగా జిల్లా కేంద్రం లోని శ్రీనివాస కాలనీ అమృత సాయి బాబా దేవాలయం లో ప్రత్యేక పూజల ఏర్పాటుకు చేసారు. మందిరం ను దీపాల కాంతులతో అలంకరించారు. రంగుల లైట్‌లు వేసి ఆకర్ష ణీయంగా తీర్చిదిద్దారు. ప్రతి ఏడాదిలాగే ఇప్పుడు కూడా అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించబో తున్నట్టు ఆలయ అర్చకులు రాజ్ కుమార్ తెలిపారు. గురుపూర్ణిమ కార్యక్రమాలు ఉదయం గణపతి పూజ పంచామృ తాభిషేకం, స్వామి వారికి లక్ష్మీ గణపతి జయాది హెూమం మరియు సాయి నాథునికి అభిషేకం ప్రత్యేక హారతి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంత రం సాయంత్ర హారతి పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పెద్దమందడి ఎంఈఓగా బలిజపల్లి జిహెచ్ఎం మంజులత



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండల విద్యాధి కారిణిగా బలిజపల్లి ప్రధానోపాధ్యాయురాలు మంజులత బా ధ్యతలు స్వీకరించారు. ఇదివరకు పనిచేస్తున్న వెల్టూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణం విష్ణు వెన్నె ముక సమస్యతో బాధపడుతూ విద్యాశాఖ ఉన్నత అధికా రులకు విన్నవించుకోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారి మంజులతను మండల విద్యాధికారిణిగా ఎంపిక చేశారు.

## ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: మాగనూరు ఎస్సై అశోక్ బాబు



**మాగనూరు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మాగనూరు ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో బుధవారము మాగనూరు కేంద్రంలో ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు, నూతన పోలీస్ చట్టాలు, బాల్యవివాహాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలా పలు సామాజిక అంశాలపై మాగనూరు పోలీసులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రజలందరూ పై సూచనలు పాటించి సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలి. ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిళ్ళలు వెంటనే క్లియర్ చేయాలి

### - టీఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి



**మాగనూరు మేజర్‌న్యూస్:** కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మెంబర్షిప్ కంపెయిన్ చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించే బకాయిలను వెంటనే ప్రభుత్వం క్లియర్ చేయాలని ఉపాధ్యాయులకు మెరుగైన హెల్త్ స్కీమ్ తీసుకురావాలని నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షులు రాఘవేంద్ర చారి మండల ప్రధాన కార్యదర్శి నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**గుండుమాల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని నిర్మిస్తున్న నూతన మండల సముదయా భవనాల పనులను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మరియు కాడా ప్రత్యేక అధికారి వెంకరెడ్డితో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు వారితోపాటు మండల తహశీల్దార్ భాస్కర్ స్వామి యంపిడిఓ సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు

## పుస్తకాలు సమాజానికి దిక్సూచిగా ఉండాలి - వీసీజిఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియుమేజర్‌న్యూస్:** బుధవారం పాలమూరు యూనివర్సిటీ లో పరిపాలన భవన్ లో ఫీజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన డా శ్రీనివాస్ రచించిన ట్రైన్ ట్రాన్స్ఫార్మ్ ట్రయింఫ్ ,స్పోర్ట్స్ న్యూట్రిషన్– వెయిట్ మానేజ్మెంట్ అనే రెండు పుస్తకాలను పాలమూరు విశ్వ విద్యాలయ వీసీ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ ,ప్రపంచం వేగంగా మారిపోతున్న ఈ కాలంలో, నాణ్యమైన పుస్తకాలు సమగ్ర విజ్ఞానాన్ని అందిస్తూ విద్యా, పరిశోధనా రంగాల్లో మార్గదర్శకులుగా నిలుస్తున్నాయని, ఇది మన విశ్వవిద్యాలయానికి మాత్రమే కాదు, సమాజానికి మేలు చేసే ఓగొప్ప సాధనంగా మారుతుందని, ఈ రెండు పుస్తకాలు బిపెడ్, ఎంపెడ్ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పూస రమేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డా చంద్రకిరణ్ ,పరీక్షల నియంత్రణ అధికారి డా ప్రవీణ ,ప్రిన్సిపాల్స్ డా కరుణాకర్ రెడ్డి ,డా రవికాంత్ ,అధ్యాపకులు డా భూమయ్య ,డా శ్రీధర్ రెడ్డి ,డా అర్జున్ కుమార్ ,డా జ్ఞానేశ్వర్ ,డా వెంకటేష్ ,రంగప్ప డా శివ కుమార్ సి పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని అగ్రభాగాన నిలిపిన ఆలపై విమర్శలు సిగ్గుచేటు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని అత్యధిక చెక్ డ్యాంలు నిర్మించి భూగర్భ జలాలను పెంచి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేసిన మాజీ ఎమ్మెల్యే ఆలను విమర్శించడం సోచనీయమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలోని మాజీ రైతు బంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు జితేందర్ రెడ్డి, జయన్న గౌడ్, తిరుపతి రెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించి ప్రతినిత్యం ప్రజా సేవలో నిమగ్నమై సుపరిపాలన అందించిన సౌమ్యుడని అన్నారు. ఉచిత బస్సు పథకం తప్పా అన్ని అసంపూర్తి పథకాలేనని నిరూపించడానికి చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాజకీయ పరిజ్ఞానం లేని కిందిస్థాయి నాయకులు వ్యక్తిగత దూషణలను మాని హుందాగా వ్యవహరించాలని హితువు పలికారు. ఆలపై జీఎంఆర్ వాడిన భాషా తీరు సమంజసం కాదని బేషరతుగా విరమించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తిపై కేసు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని దొడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు యాదిరెడ్డి గత సంవత్సరం డిసెంబర్ నెలలో 78క్వింటాల వరి ధాన్యాన్ని జిల్లా కేంద్రానికి చెందిన దేవరకొండ బాలరాజుకు అమ్మగా రూ.1లక్ష95వేలు వచ్చినాయి. ఇందుకు బాలరాజు ఐడిబిఐ బ్యాంక్ చెక్కును,గత నెల 20వ,తేదీన యాదిరెడ్డికి ఇచ్చాడు.కానీ ఆ బ్యాంక్ ఖాతాలో డబ్బులు లేవు,ఇదే గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల ఆంజనేయులుకు కూడా1లక్ష,60వేల చెల్లని చెక్కును ఇచ్చి మోసం చేశాడని,అతనిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, యాదిరెడ్డి బుధవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## వ్యక్తి అదృశ్యం



**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ (45) అదృశ్యమైనట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ 6వ తేదీ మధ్యాహ్నం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో వెతకగా ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం కుమారుడు బల్మూరి భాను ప్రకాష్ పోలీస్ స్టేషన్లోఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## మాచన్‌పల్లి తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామ కమిటీ ఎన్నిక



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్‌నగర్ రూరల్ మండలం మాచన్ పల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రామకమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్, మండల అధ్యక్షుడు తుపాకుల చంద్రుడు ఆధ్వర్యంలో మాచినపల్లి గ్రామం అధ్యక్షులుగా యాట అంజనేయులు, ఉపాధ్యక్షులుగా యాట నాగన్న, యాట శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా యాట రమేష్, కోశాధికారిగా బండ్రవల్లి రామాంజనేయులు, కార్యదర్శులుగా ఇటికల నాగరాజు, గంజి రాజు, సహాయ కార్యదర్శులుగా చాపల నర్సిములు, బండ్రవల్లి నర్సిములు, కార్యవర్గ సభ్యులుగా యాట అనిల్, బండ్రవల్లి మొగులయ్య,యాట బాలయ్య ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రచార కార్యదర్శి బోల యాదయ్య, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు యాట కృష్ణయ్య పాల్గొన్నారు.

## పీయూ న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు

**మహబూబ్ నగర్ పీయు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో ప్రారంభించిన న్యాయ కళాశాలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు గుర్తింపుని ఇచ్చారు. మూడు సంవత్సరాల ఎల్.ఎల్.బి కోర్సులో 2025–26 విద్యా సంవత్సరం లో రెండు సెక్షన్‌లలో కలిపి 60 మంది విద్యార్థుల చొప్పున తీసుకోవచ్చునని అనుమతి ఇస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు ఉత్తర్వులు జారీ చేశారని బుధవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పూస రమేష్ బాబు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఎల్ఎల్ఎం కోర్సులో 20 సీట్లతో ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ ఆఫ్ లా కోర్సును ప్రారంభిస్తున్నామని రిజిస్ట్రార్ తెలిపారు.న్యాయ కళాశాలకు బిసిఐ గుర్తింపు వచ్చినందుకు ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

## మహిళపై అత్యాచారయత్నం

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహిళపై అత్యాచారయత్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన వివాహిత(20)గత కొంతకాలంగా మహబూబ్ నగర్ టిటిగుట్టకు చెందిన మేస్త్రి దగ్గర కూలి పనులు చేస్తుండేది,ఆ మేస్త్రి ఆమె భర్తతో పరిచయం పెంచుకొని అదే చనువుతో ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించేవాడు,అందుకు ఆమె అతని దగ్గరకి పని వెళ్లడం మానేసింది.గత నెల ఆ మేస్త్రి మండల కేంద్రంలోని ఆ మహిళ ఇంటికి భర్త లేని సమయంలో వచ్చి బలవంతంగా తన కారులో ఎక్కించుకొని పోవుచుండగా మండల పరిధిలోని యన్మన్ గండ్ల గేటు సమీపంలో ఆ మహిళ కార్లో గట్టిగా కేకలు వేయగా,ఆమెను కారులో నుంచి దింపి పారిపోయాడు.ఈ సంఘటనను ఆమె ఎవరికి చెప్పాలో తెలియక బాధపడుతున్న విషయాన్ని భర్త ఆరా తీయగా విషయమంతా భర్తకు వివరించింది ఆమె,ఈ విషయంపై బుధవారం భార్యాభర్తలు పోలీస్ స్టేషన్లో ఆ మేస్త్రి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## మహిళల భద్రత కొరకే పోలీస్ షి టీమ్స్ షీ టీం ఇంచార్జ్ ఎస్సై తేజస్విని




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మనోపాడు నందు షీ టీం ఇంచార్జ్ ఎస్సై తేజస్విని మరియు షీ టీం సభ్యులు ఎస్పీ టి.శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు షిటీమ్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థినీలకు అసలు షీ టీం అంటే ఏంటో?గుడ్ టచ్ బాడ్ టచ్, ఇవేటేసింగ్, ర్యాగింగ్, హ్రాసెమెంట్ మరియు మొబైలలో ఇన్‌స్టాగ్రామ్ చాటింగ్ ద్వారా ట్రాప్పింగ్ లాంటి అంశం పై అవగాహనా కల్పించారు. స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు. అలగే మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ శివ ప్రసాద్, షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు, అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం ఆగదు
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు పోరాటం ఆగదని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వడంతో బుధవారం కల్వకుర్తి పట్టణంలో సిఐటియు అనుబంధ సంఘాలైనటువంటి ఎల్ఐసి భవన నిర్మాణ కార్మిక సంఘం ,ఆర్టీసీ, ఎస్డబ్ల్యూఎఫ్ హమాలీ, అంగన్వాడి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ,హాస్టల్ వర్కర్స్, మిడ్ డే మీల్స్, మున్సిపల్ వర్కర్స్ మరియు తదితర కార్మిక సంఘాలన్నీ కల్వకుర్తి పట్టణంలో విధులు బహిష్కరించి తహసిల్దార్ కార్యాలయం ముందు టెంట్ వేసుకొని ధర్నా నిర్వహించారు, ఈ సమ్మెకు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, గ్రామీణ బందుకు పిలిపిస్తూ సమ్మెకు మద్దతు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయ సంఘం ఇతర ప్రజా సంఘాలన్నీ మద్దతు తెలిపారు. సమ్మెను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర మతోన్మాద బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందన్నారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను వేగవంతం గా అమలు చేస్తూ పెట్టుబడిదారులు కాంట్రాక్టర్ల ప్రయోజనాలు లాభాల కోసం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసలుగా తయారు చేసేందుకే ఈ నాలుగు లేబర్ కోడులను తెచ్చిందన్నారు, వెంటనే రద్దు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లు కాంట్రాక్టు ఎంప్లాయిస్ అందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు, అదేవిధంగా వారిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఐసిఈయు-కల్వకుర్తి బ్రాంచ్ కమిటీ కార్యదర్శి లక్షణాచారి, భవననిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.బాలయ్య, అంగన్వాడి కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు జానకమ్మ, ఉపాధ్యక్షురాలు శోభవతి, అలివేల, రైస్ మిల్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న, నాయకురాలు సూర్య కళ, రఫిక, మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం నాయకురాలు శాంతమ్మ, నిర్మల, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మహేష్, శంకర్ ,పరశు రాములు ,మునిసిపల్ యూనియన్ నాయకులు శ్రీశైలం, రమేష్, శ్రీనివాసులు ,చంద్రయ్య, వివోఏల సంఘం నాయకులు అంజయ్య, ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు దేవయ్య, రాజబాబు, పరిపూర్ణం, మరియు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి. బాల్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ. మల్లయ్య, ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సి. ఆంజనేయులు, సిఐటియు వంగూరు మండల కార్యదర్శి శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బోల్లెజగన్, తెలంగాణ ఉద్యమ నాయకులు కాన్గుల జంగయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య, లక్పతి తదితరులు ఉన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలి
### - సీఐటీయూ జిల్లా నాయకులు కే యం మహేందర్, గోవిందు రామకృష్ణ



**నర్వ మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం రోజు నర్వ మండల కేంద్రములో అంబేద్కర్ కూడలి నుండి ఎం ఆర్ఓ ఆఫీస్ వరకు ర్యాలీ గా వెళ్లి అక్కడ గంట పాటు నిరసన కార్యక్రమం, అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ లోనీ సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నేతలు రామకృష్ణ, కే యం మహేందర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల శ్రమను దోచి ముకేష్ అంబానీ, గౌతమ్ అదాని లాంటి బడా కార్పొరేట్, పెట్టుబడుదారులకీ లాభాలు పెంచే విధానాలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెరతీసిందని ఫలితంగా కార్మికులు శ్రమ చేయలేక ఉద్యోగాలు కోల్పోవడం నిరుద్యోగులుగా లేదా ఆరోగ్యాలు దెబ్బతిని చనిపోయే ఘటనలు కూడా మున్ముందు జరిగే అవకాశం ఉందని పని ఒత్తిడి కారణంగా ఇప్పటికే చాలామంది చనిపోతున్న నేపథ్యంలో ఈ లేబర్ కోడ్ లు పూర్తిస్థాయిలో అమలయితే కార్మిక వర్గం పూర్తిగా వెట్టిచాకిరరిలోకి వెళుతుందని అన్నారు. ఈ సమ్మె సందర్భంగా జరిగిన ర్యాలీ,సభలకు నాయకత్వం వహించిన గోవిందు ,మహేందర్, రామకృష్ణ లు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను, నూతన విద్యా విధానం 2020 చట్టం వల్ల విద్యా వ్యాపారీకరణ జరుగబోతుందని మరియు 100 రోజుల పని ఉపాధి హామీ చట్టానికి నిధులు రోజు రోజుకి కోత విధిస్తూ తూట్లు పొడిచే బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నర్వ మండలంలో ఉన్న రైతులు, కార్మిక, కర్షకకూలీ, నిరుద్యోగులకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్షా, కార్యదర్శులు జమున,గిరిజా నాయకులు వనజ, భాగ్య, విజయ లక్ష్మీ, సుశీల, లక్ష్మి, మంజుల, ఆశావర్కర్స్ యూనియన్ పిహెచ్సి అధ్యక్షులు పద్మా, కార్యదర్శి అంజమ్మ, నాయకులు మనెమ్మ, శివమ్మ, లక్ష్మీ, మున్సిపల్ యూనియన్ మండల కార్యదర్శి రామచంద్రి, మండల నాయకులు శ్రీను నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ మండల అధ్యక్షుడు వెంకటన్న, అయ్యన్న, అంజి, నాయకులు వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా నాయకుడు గోవిందు మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ, ఆశా, ఆయాలు, పారిశుద్ధ్య కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కేంద్రంలో కార్మికులు భారీ ర్యాలీ



**మద్దూర్ మేజర్ న్యూస్:** కార్మికుల లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో %=ఐదీ% గెస్ట్ హౌస్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షతన పాత బస్టాండ్ చౌరస్తాలో నిరసన చేపట్టారు. ఈ నిరసనను ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం (%ూ×ఖఖూ%) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి కొండ నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హనుమంతు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శశికళ మాట్లాడుతూ, దేశ కార్మిక వర్గానికి రైతాంగానికి నష్టం కలిగించే చట్టాలను రద్దుచేసి, రైతంగానికి మద్దతు ధరల గ్యారెంటీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు,కార్మిక వర్గాలు నేడు అనుభవిస్తున్న చట్టాలు బ్రిటిష్ కాలం నుండి కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించి సాధించుకున్న చట్టాలు అని అన్నారు. ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, అతి తక్కువ జీతాలతో పనిచేయడం, పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేటికీ సతమతమవుతున్న వాటి పరిష్కారానికి నేటి ప్రభుత్వాలు ప్రయత్నం చేయకపోగా ఇప్పుడున్న కార్మిక చట్టాలకు రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అణచడానికి, పెట్టుబడిదారుల దోపిడీని తీవ్రతరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం గత చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్లను తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని ధ్వజమెత్తారు.కోవిడ్ కాలంలో ప్రజలంతా పిక్కుబిక్కుమంటూ తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని జీవనం గడుపుతున్న సందర్భంలో బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లు అంబానీ, ఆదానిలకు అనుకూలంగానే లేబర్ కోడ్స్ ను తెచ్చిందని గుర్తు చేశారు. 29 కార్మిక చట్టాలను మార్చి 2019లో వేతనాల కోడ్ ను, 2020లో పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ అనే మూడు కోడ్స్ ను పార్లమెంటులో నమాత్రంగా నైనా చర్చకు పెట్టకుండా పాలక పార్టీల తో పాటు ప్రతిపక్ష పార్టీల మద్దతుతో చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే 29 కార్మిక చట్టాలు రద్దు అవుతాయి అన్నారు. 2014 సంవత్సరంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే సందర్భంలో దేశంలో ఉన్నటువంటి రైతు కార్మికా రంగాలను అభివృద్ధి పరచుటకు ముఖ్యంగా రైతంగానికి స్వామినాథ సిఫారాసుల ప్రకారంగా మద్దతు ధరలు నిర్ణయించటం తో పాటు రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేసి 2022 నాటికి దేశ రైతాంగ ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి సరిగ్గా కరోనా టైంలో కార్పొరేట్ వ్యవసాయ నల్ల చట్టాలను, విద్యుత్ సవరణ బిల్లును తీసుకొని వచ్చి దేశ రైతన్నలకు గుదిబండగా మార్చిందని అన్నారు. ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం ఢిల్లీ కేంద్రంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి నరేంద్ర మోడీ మెడల వంచి చట్టాలను రద్దు చేయగలిగిందన్నారు. అదే తరాలు కార్మికులు, కర్షకులు ఐక్య పోరాటాల ద్వారా కార్మిక లేబర్ కోడ్స్ రద్దు చేసుకొనుటకు ఐక్యంగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ నిరసనకు ఆవాజ్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ నాయకులు మైపాల్, బీములు, అనసూయ, అంగన్వాడి వర్కర్స్ నాయకులు పుష్ప, సుగుణ, పి డి ఎస్ యు జిల్లా నాయకులు విజయ్, శ్రీహరి, రైతు సంఘం నాయకులు కాశీనాథ్, ఆంజనేయులు, అంబటి నరసింహులు,సాయిలు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా ముగిసిన సమ్మె



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా దామరగిద్ద మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ,ఆశాలు ,గ్రామపంచాయతీ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు , కార్మికులు పెద్ద ఎత్తున అంబ భవాని గుడి నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తా వరకు వచ్చి అక్కడ రాస్తారోకో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జోషి పిడి ఎస్ యు నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం కంటే ముందు నుండి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను సవరించి నాలుగు భాగాలుగా విభజించి దేశంలోని కార్మికులను కట్టు బానిసలుగా చేసే కుట్ర చేస్తుంది బిజెపి కేంద్ర ప్రభుత్వం అని అన్నారు.కార్మికులు ఎనిమిది గంటల పనికి బదులు పది గంటల పనిని పెంచి,సంఘం పెట్టుకోకుండా, ఏదైనా సమస్య పై ప్రశ్నించకుండా ఇట్లాంటి హక్కులన్నిటిని కూడా లేకుండా చేసి యజమానులకు అనుకూలంగా చట్టాలను తయారు చేయడం జరిగిందని మండి పడ్డారు.కావున వెంటనే ఈ చట్టాలను రద్దు చేసి కార్మికులకు అనుకూలంగా పకడ్బందీగా చట్టాలను చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే వారికి కనీస వేతనం అమలు చేసి , ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్ ,మహేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాయిలు ,పిడి ఎస్ యు నాయకులు తాయప్ప, శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లు నాగజ్యోతి ,శారద ,రాధ ,ఆశాలు అరుణ ,వీరమ్మ ,చెన్నమ్మ, రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్లు భీమసేన్,మానిక్యప్ప వివోఏలు నరసింహులు ,రంజిత్ గ్రామపంచాయతీ వర్కర్లు ఎల్లప్ప ,బాలప్ప ,శ్రీనివాస్ పి డి ఎస్ యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



**అచ్చంపేట మేజర్ న్యూస్:** ఏఐటీయూసీ ఐఎన్టియుసి అనుబంధ సంఘాల అచ్చంపేట నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఏఐటియుసి ఐఎన్టియుసి అనుబంధ సంఘాల అచ్చంపేట నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అచ్చంపేట ఆర్డీవో మాధవికి వినతి పత్రంసమర్పించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లేష్, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పెరుమల గోపాల్, ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు మహబూబ్ అలీ, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జర్పుల శివ ప్రచండ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నరసింహ, మహిళా సంఘం నియోజకవర్గ నాయకులు శివలీల, స్వాతి, 327 విద్యుత్ కార్మిక సంఘం నాయకులు నిరంజన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో 26 కోట్ల మంది కార్మికులు శ్రమజీవులు సమ్మె నిర్వహిస్తున్నారని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కార్మిక హక్కులను హరించే ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని కార్మిక సమస్యల పరిష్కారానికి పాలకవర్గాలు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తే పోరాటాలు మరింత ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మిక నాయకులు, అంగన్వాడీ కార్మికులు, ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికులు, ఎలక్ట్రిసిటీ 327 కార్మికులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు గిరిజన సంఘాల నేతలు ,బస్టాండ్ స్వీపర్లు, ఆటో యూనియన్ నాయకులు ఉస్మాన్, వెంకటేష్, శ్రీరామ్ నాయక్ , మౌలానా, రాములు, జగదీష్, జాంగిర్ అషూ, రాములమ్మ, మణమ్మ, పార్వతమ్మ, గోరమ్మ, అచ్చమ్మ, సాయిలమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లతో కార్మికులకు తీవ్ర నష్టం
### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్:** కార్పొరేట్లకు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్న కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లతో కార్మికులకు తీవ్ర నష్టమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం లో అసమానతలు పెరుగుతున్నాయని, నిత్యవసర సరుకుల ధరలు పెరగడం వల్ల కార్మికులు పేదలు ఖర్చులు పెరిగి అప్పుల భారం తో ఆత్మహత్యల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ప్రభుత్వ రంగాలనంతా ప్రైవేట్ పరం చేయడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు బ్రతకడమే కష్టం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ దుర్మార్గ విధానాలతో నిరుద్యోగం పెరుగుతుందని ఆరోపించారు. ఐక్య పోరాటాలతోనే కార్మిక హక్కులు సాధించుకో గలుగుతామన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గడియారం చౌరస్తా మీదుగా తెలంగాణ చౌరస్తా వరకు ఆయా రంగాల కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. సభలో సిఐటియు ఐఎన్టీయూసీ, ఏఐటియూ సీ, టిఎన్టియుసి, టియుసిఐ నాయకులు కురుమూర్తి రాములు యాదవ్, సురేష్, వెంకటేష్, డి రాములు, రామదాసు, నారాయణ గౌడ్, విజయబాబు, కడియాల మోహన్,లక్ష్మయ్య, గౌసియా, ప్రభాకర్,దాసు, వెంకట్ రాములు, చంద్రకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకు బ్యాంకు కార్మికుల ధర్నా




**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని బ్యాంక్‌లలో పనిచేసే కార్మికులు దేశవ్యాప్త ధర్నాలో భాగంగా ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు బీమా కంపెనీలను బలోపేతం చేయాలన్నారు. బ్యాంకులు మరియు ఎల్ ఐ సి లలో ప్రైవేటీకరణ మరియు పెట్టుబడుల ఉపసంహరణను ఆపండినీ తెలిపారు. బీమా రంగంలో 100% ఎఫ్‌డిఐ పెంపును ఆపాలన్నారు. ప్రభుత్వ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలను ఒకే సంస్థగా విలీనం చేయండనీ తెలిపారు. తగినంత నియామకాలు చేపట్టాలని, ఔట్సోర్సింగ్ ఆపివేసి ఉద్యోగాలను కాంట్రాక్ట్ చేయాలన్నారు. స్క్రాప్ ఎన్‌పిఎస్-పునరుద్ధరణ ఓపిఎస్ చేయాలన్నారు. సాధారణ కస్టమర్లకు బ్యాంకుల్లో సర్వీస్ ఛార్జీలను తగ్గించాలన్నారు. కార్పొరేట్ల నుండి మొండి రుణాలను తిరిగి పొందడానికి గట్టి చర్యలు తీసుకోండన్నారు. జీవితమరియు ఆరోగ్య బీమా ప్రీమియంలపై జిఎస్టి ని ఉపసంహరించు కోండన్నారు. తిరోగమన కార్మిక కోడ్‌లను విధించవద్దన్నారు. యూనియన్ హక్కులను ఉల్లంఘించవద్దు పనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు టి రవికుమార్, పి శ్రీనివాస్ రెడ్డి, కెనరా బ్యాంక్ ఉద్యోగులు ప్రభాకర్ రెడ్డి, రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హోమ్ గార్డ్ ఆఫీసిర్‌నీ సన్మానించిన ఎస్పీ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పదవి విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు పోలీస్ శాఖ ఎప్పటికీ మరవదు అని, వారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు. జిల్లాలో సుమరు 20 సంవత్సరాలుగా వివిధ స్టేషన్లో పనిచేసి పదవి విరమణ పొందిన హోమ్ గార్డ్ ఆఫీసర్ సి.వెంకటేశ్వర రెడ్డి హెచ్ జి-586నీ జిల్లా ఎస్పీ తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వీస్ ను పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం ఏంతో అభినందనీయం అని, ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని అన్నారు. ఎపదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషా లతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేష్ , ఆర్.ఎస్.ఐ విజయ్ భాస్కర్ మరియు తోటి హోమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో పానుగంటి పెద్ద బుచ్చన్న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎస్ శ్రావణ్ కుమార్ పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో మహేందర్ మన్సూర్ వెంకటేష్ బాలరాజు ప్రసాద్ తరుణ్ అశోక్ వంశి శివ ,కళ్యాణ్ నాగరాజు ,శివ తదితరులున్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**వంగూరు మేజర్ న్యూస్.** మండలం లోని డిండి చింతపల్లి గ్రామానికి చెందిన ఈడమోని శ్రీశైలం లక్ష్మయ్యలు ఇటీవలే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బుధవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు నమ్మవద్దు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వారంతపు సంతలో ఎస్సై నరేష్ కుమార్ ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు ముఖ్యంగా సంతాలో హిజ్రాలు వచ్చి బలవంత వసూలు చేస్తున్నారని వారికి ఎవరు డబ్బులు ఇవ్వవద్దని వారు చెప్పే మూఢనమ్మకాలు నమ్మవద్దని ఎవరైనా బలవంతం చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్సై తెలిపారు అంతేకాకతమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు ఉన్నారు

## కార్మిక, కర్షక సార్వత్రిక సమ్మె విజయవంతం - పుంజనూర్‌ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు



**మాగనూరు మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అంతర్ రాష్ట్ర రహదారిపై ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించరు .సమ్మెను ఉద్దేశించి ఉపాధ్యక్షులు ఆంజనేయులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, కొన్నింటిని రద్దుచేసి యజమానులు అనుకూలంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డిఎ బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్సు రద్దు చేయాలని కోరుతు కార్మిక వర్గం డిమాండ్ చేయడం జరిగింది. ఎనిమిది గంటల పని దినాన్ని ఈ మధ్యకాలంలో గుజరాత్లో కర్ణాటకలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో శనివారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో 282 జీవోను తీసుకొచ్చి 10 గంటలకు పొడిగించడం జరిగింది. సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులకు కనీస వేతనాలు 26 ఇవ్వాలని సామాజిక భద్రత చట్టం పీఎఫ్ ఈఎస్ఐ 9,000 రూపాయలు పింఛన్ అమలు చేయాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని భవన నిర్మాణ ,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకొని సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని మాట్లాడడం జరిగింది ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రకవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు 24 గంటల పాటు వైద్య విద్య ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తున్న అంగన్వాడి,ఆశా, మధ్యాహ్న భోజన, కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రామలింగమ్మ, అయేషా, %బా%.లలిత, మల్లమ్మ, లీలావతి, రాగసుధ మధ్యాహ్న భోజన కార్మికులు మైముద ,ప్రమీల,ఉమాదేవి, లలిత ,ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ ,మండల అధ్యక్షురాలు అనురాధ, పార్వతమ్మ, శాంతమ్మ, పద్మ, పారిజాత, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు అశోక్ , వెంకటప్ప, వివో ఏల సంఘం అధ్యక్షులు పుంజనూర్ బాబు, రాఘవేంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోల్పూర్ నర్సింలు, ఒంటెల వెంకటయ్య ,ఆటో యూనియన్ నాయకులు నామాలి తిమ్మప్ప ,బాల్ దాస్ నరేందర్, రైతు సంఘం నాయకులు వాకిటి వెంకటయ్య,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు, సాకేత్, గొల్ల నరేష్, సిఐటియు నాయకులు బ్యాగరి నర్సింలు, సగరం ఆంజనేయులు, భాస్కర్ రాఘవేంద్ర ,మంగలి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక విద్యాసంస్థ ఏబీవీపీ

### - వరల్డ్ ఆర్గనైజింగ్ ఆఫ్ స్టూడెంట్ అండ్ యూత్ నేషనల్ కన్వీనర్ చలమాల నిఖిత




**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర పిలుపుమేరకు ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గద్వాల నగరంలో ఏబీవిపీ జెండా ఆవిష్కరణ తదనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది గద్వాల నగరంలోని రామానంద తీర్థ చౌవరస్తలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వరల్డ్ ఆర్గనైజింగ్ ఆఫ్ స్టూడెంట్ అండ్ యూత్ నేషనల్ కన్వీనర్ చలమాల నిఖిత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కావలి ఆంజనేయులు నగర ఉపాధ్యక్షులు నరేష్ పటేల్ ఎం ఎ ఎల్ డి కళాశాల అధ్యక్షుడు రఘువంషి ఉపాధ్యక్షుడు తేజ గద్వాల నగర మీడియా ఇన్చార్జ్ సురేష్ జిల్లా కార్యాలయ కార్యదర్శి నరేష్, సాయి సత్య రెడ్డి నితిన్ రమేష్ సూరజ్ నవీన్ తారక్ , సాయి హర్ష, చంద్రశేఖర్, కౌశిక్, రాకేష్ మరియు పూర్వ కార్యకర్తలు జి తిరుమలేష్ లక్ష్మీపుత్ర శ్రీనివాస్ గణేష్ అలాగే వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇతర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సంఘటిత ప్రతిఘటన పోరాటాల ద్వారా బుద్ధి చెబుదాం

### - ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్ టీయూ ప్రజా సంఘాల డిమాండ్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా సంఘటిత, ప్రతిఘటన పోరాటాల ద్వారా బుద్ధి చెబుదామని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఆంజనేయులు సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కోటంరాజు, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన సమ్మెకు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి తీవ్ర ప్రతిఘటన పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లకు వ్యతిరేక పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని అన్నారు. భారతదేశ చరిత్రలో నేడు చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పారిశ్రామిక వివాదాల కోడ్,వేతనాల కోడ్ సామాజిక భద్రత కోడ్ కార్మికుల పని ఆరోగ్యం ఉద్యోగ భద్రతకు సంబంధించిన కోడ్ లుగా మార్చారని విమర్శించారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా నియామకం తొలగింపు సంఘానికి ఏర్పాటు చేసుకునే హక్కు లేకపోవడం వంటి హక్కుల పై ఉక్కు పాదం మోపారని, కనీస వేతనాల కోడ్ ద్వారా మూడు చట్టాలను రద్దు చేసి రోజుకు 178 రూపాలుగా మినిమం ఫ్లోర్ నిర్ణయించి నెలకు కేవలం 4628 రూపాయలతో కార్మికులను బిక్షగాలుగా మార్చారని విమర్శించారు. సామాజిక భద్రతా చట్టం ద్వారా 13 చట్టాలను రద్దుచేసి కార్మికుల భద్రత యాజమాన్యాలతో సంబంధం లేకుండా పెట్టుబడిదారుల దయ దక్షిణ్యాల మీద ఆధారపడే విధంగా చేశారని విమర్శించారు. కార్మికుల ఆరోగ్యం ఉపాధి పని పరిస్థితులను గాలికి వదిలేసి దోచుకోవడమే లక్ష్యంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకువచ్చి కార్మికులపై రుద్దారని విమర్శించారు.చికాగో అమరవీరుల స్ఫూర్తితో బ్రిటిష్ సామ్రాజవాదాన్ని ఎదిరించి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను కాపాడుకునేందుకు భారతదేశ కార్మిక వర్గం త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్బంధ అప్రకటిత ఎమర్జెన్సీ విధానాల వల్ల దేశంలో కార్మిక వర్గం సర్వం కోల్పోయి దేశ ఉత్పాదకత దిగజారే స్థితికి వచ్చిందని విమర్శించారు.సంపద సృష్టికర్తలకు విలువ ఇవ్వకుండా బడా బాబుల జోబులు నింపుతూ వారి ఎంగిలి మెతుకులు తినే నీచులకు కార్మిక వర్గం తగు రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు. కార్మిక చట్టాల వల్ల ఇష్టా రీతిలో కార్మిక వర్గాన్ని దోపిడీ చేసి వారి జీవన ప్రమాణాలను తగ్గించి వారి ఆయువును సైతం హరించే బిజెపి నిరంకుశ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశం యావత్ కార్మిక వర్గం సంఘటితంగా ప్రతిఘటన పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి సుంకర ప్రభాకర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు టీయూసీఐ జిల్లా అధ్యక్షులు హనుమంతు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వివి. నరసింహ, రంగన్న,ఉపాధ్యక్షులు ఉప్పేరు నరసింహ,ఎం. కృష్ణ ఆశన్న రైతాంగ పోరాట సమితి జక్కల వెంకటయ్య,ఏఐటీయూసీ హమాలీ నాయకులు రాజు, బైక్ రిక్షా ప్రభుదాస్,ట్రాన్స్పోర్ట్ కార్మిక నాయకులు ధర్మాన , బ్యాంక్ యూనియన్ నాయకు లలు,జిల్లా నాయకులు ప్రేమరాజు శేషన్న,బి ప్రవీణ్, కుర్వ పల్లయ్య, రాజు, టీపీఎఫ్ ప్రభాకర్,ప్రైవేట్ స్కూల్ డ్రైవర్స్ బీచుపల్లి పెయింటర్స్ సలీం వివిధ సంఘాల నాయకులు గంజిపేట రాజు బహుజన రాజ్య సమితి వినోద్,నాగన్న,చింతరేవుల కృష్ణ, ఎల్కూర్ రంగన్న,ప్రవీణ్,హాలీమ్ పాషా,వినోద్,ఉప్పేర్ అంజి ఆశ వర్కర్ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిద్దయ్య రంగన్న, 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బీచుపల్లి,డ్యాం అంజి సివిల్ సప్లై యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శివ మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శివ రవి ప్రభుత్వ పాఠశాలల కార్మికుల సంఘం రఘు వసతి గృహ కార్మికుల సంఘం శశికళ పార్వతి దోబీ కార్మికులు వీరేష్ రవాణా రంగ కార్మికులు వెంకటేష్ అంగన్ వాడి లు ఆయాలు రిక్షా కార్మికులు ధర్మన్న వివిధ రాజకీయ ప్రజా సంఘాల నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు అతికూరు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**లింగాల,మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన లింగాల మండల శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన లింగాలకు చెందిన సూర్య ప్రకాష్ (32) మంగళవారం రాత్రి మరో వ్యక్తితో కలిసి దారారం గ్రామానికి వెళ్లి తిరిగి ప్రధాన రహదారిపై వస్తుండగా లింగాల శివారులో తాను నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి జారి కింద పడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు గాంధీ హాస్పిటల్ కు తరలించారు. బుధవారం ఉదయం చనిపోయినట్టు డాక్టర్లు నిర్ధారించారు. మరో వ్యక్తి గాయాలతో బయటపడ్డాడు. మృతుడు సూర్య ప్రకాష్ కి భార్య దీపా ఉంది. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.

సూర్య
www.suryaa.com

గురువారం
10 జులై 2025

## గిర్దావర్ రామకృష్ణపై దాడి రెవెన్యూకార్మికుల ఆగ్రహం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల మండలంలో పనిచేస్తున్న గిర్ధవర్ రామకృష్ణపై దాడికి యత్నించిన ఘటనపై రెవెన్యూ సిబ్బంది తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికార పరిధిలో తీసుకెళ్లుతూ, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అదనపు జిల్లా కలెక్టర్ (రెవెన్యూ) ని కలుసుకుని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రెవెన్యూకార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వ విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారులపై దాడులు తీవ్రంగా ఖండించదగ్గవి. ఇటువంటి దాడులను సహించేది లేదని, సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అన్నారు. అదనపు కలెక్టర్ స్పందిస్తూ, పూర్తి నివేదిక తీసుకుని తగినంత విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటన నేపథ్యంలో రెవెన్యూ శాఖలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే పీఆర్టియు ధ్యేయం

### - జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి




**కృష్ణ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే పీఆర్టియుటిఎస్ ధ్యేయమని జిల్లా అధ్యక్షులు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. పీఆర్టి యుటిఎస్ మండల శాఖ,ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ఆయా పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నీ పిఆర్టియూటిఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేస్తున్న సందర్భంగా ఎన్ఏఎస్ 2025 విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ర్యాంకు సాధించిందని గుర్తు చేశారు. పెండింగ్లో ఉన్న 5 డిఏలను, పీఆర్సీ, ఈహెచ్ఎస్ తో పాటు బదిలీలతో కూడిన ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉపాధ్యాయులంతా ఉత్సాహంగా సభత్వాలు స్వీకరించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గణేష్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి నరేందర్,మండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్. శివరాజ్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్ అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమల రావు, కార్యదర్శి వి. రామకృష్ణ, మరియు రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### - టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.జీ.భుట్టో




**కృష్ణ మేజర్‌న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో టి యు సి ఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు ఎంపీడీవో ఆఫీస్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.జీ.భుట్టో, అఖిలభారత రైతు ఐక్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని అలాగే ఈ కోడ్ లు కార్మికులకు గొడ్డలి పెట్టు అని కార్మికులు తాము కొట్లాడి సాధించుకున్న 8 గంటల పని దినము అట్లాగే, కనీస వేతనాల చట్టాన్ని, పారిశ్రామిక వివాదాల చట్టాన్ని బోనస్ చట్టాన్ని, ఈఎస్ఐ. పీఎఫ్, చట్టాన్ని కోల్పోతారన్నారు. ఈ కొత్త చట్టం ద్వారా యజమానులకు అనుకూలంగానే ఉన్నాయిని కార్మికుల హక్కులను అరంచి వేసే ఈ నాలుగు లేబర్ కోట్లను వెంటనే ఉపసంహరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు తయప్ప , కార్మికులు జిందాప్ప, మహదేవ, అంజప్ప, ఎల్లప్ప, సాదెమ్మ, హుస్సేన్ అమ్మ,అన్నప్ప, సురేందర్ ,రమేష్ ,ఓబయ్య మిషన్ భగీరథ కార్మికులు సాబెర్, మహదేవ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా నిలవాలి

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ నసీం సుల్తానా



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ నసీం సుల్తానా అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ నసీం సుల్తానా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని గవర్నమెంట్ ఓల్డ్ ఏజ్ హోమ్ (డి డబ్ల్యూ ఓ మరియు పిబిఎస్ కో మేనేజ్మెంట)ను సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులతో మాట్లాడుతూ వారి యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు, వారికి ఏమైనా సమస్యలు ఉంటే మా సంస్థ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తాం చేస్తామని అన్నారు. వృద్ధులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు, వృద్ధాశ్రమం యొక్క పరిసరాలను కలియ దిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆశ్రమ నిర్వాహకులను సూచించారు. ఈ సందర్భంగా వారి యొక్క వంటగదిని ,వంట సరుకులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పీ.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో-ఆర్డినేటర్ బి.పద్మ, వృద్ధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సబ్ జైలు ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ నసీం సుల్తానా సందర్శించారు. ఖైదీలతో వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను వంటగదిని, వంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ జైల్ సూపరిండెంట్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## పోచమ్మ దేవాలయ నిర్మాణానికి సిమెంటు అందజేత



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణం కి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కోరగా వెంటనే దేవాలయ నిర్మాణం కోసం 75 బస్తాల సిమెంట్ ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అందజేశారు, తర్నికల్ గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సురేష్ గౌడ్, వర్కాల దేవయ్య, పేర కృష్ణ ,గుండాల రాము తదితరులు ఉన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి.

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్



**వంగూరు మేజర్ న్యూస్.** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్యా నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లమ్మ రంగాపూర్ గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ఆయనతోపాటు బిజెపి మహి ళా మోర్చా అధ్యక్షురాలు బలుమూరి జానకి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేయాలని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను అన్ని గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ధ్వారా ప్రజలకు వివరించాలని అన్నారు. అలాగే ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాట తప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకు నియోజకవర్గం అభివృద్ధి పై దృష్టి లేదన్నారు. స్థానిక ఎన్నికలలో ఓట్ల కోసం ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా విడుదల చేసారని రైతుల మీద ప్రేమ ఉంటే రెండు సార్లు ఇవ్వవలిసిన రైతు భరోసా నిధులు ఎందుకు ఇయ్యాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం ముఖ్య కూడలిలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లో బిజెపిమండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి నాయకులు బీమయ్య నగేష్ గౌడ్ లక్ష్మయ్య మల్లేష్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించాలి- డా రాజేంద్రప్రసాద్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళ కళాశాల లోబి ఏ ,బి కం విద్యార్థినిలకు బుధవారం ఓరెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ,మహిళా కళాశాలలో 1000 మంది కళాశాలలో అడ్మిషన్ లు పొందారని తెలిపారు. ఈ కళాశాలలో అనేక వసతులు ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ సూచించారు. కళాశాలకు విద్యార్థినిలు రెగ్యులర్ గా రావాలని కోరారు. ఈ కళాశాలలో ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ,ఉమెన్ ఎంపవర్మెంట్, షిటీం, లైబ్రరీ టిఎస్ కేఎస్, సివిల్ కోచింగ్ సెంటర్ మరియు కుట్టుమిషన్, బ్యూటీ పార్లర్, బ్యూటిషన్ గేమ్స్, ఈ కళాశాలలో సంస్కృతిక కార్యక్రమాల గురించి ప్రిన్సిపాల్ విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. అందరు ప్రతి రోజు కళాశాలకు రావాలి. కళాశాలకు మంచి పేరు, ఫలితాలు సాధించాలి. తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తీసుకురావాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ అనురాధ , అటానమస్ కళాశాల గురించి వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ జహన్ విద్యార్థులందరినీ కళాశాలలో ఉన్న వసతులు లైబ్రరీ వాడుకొని ఉన్నత చదువు చదవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, లక్ష్మీ నరసింహ రావు, సుధాకర్ రెడ్డి, మదిలేటి, డాక్టర్ చింతల కిషోర్ కుమార్ వాసంతి మేడం , అమీనా షరీఫ్ విజయలక్ష్మి, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ పై సిట్ కు ఫిర్యాదు చేస్తా

### - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** తన ఫోన్ ను ట్యాపింగ్ చేశారని, దీనిపై సిట్ కు ఫిర్యాదు చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, 2018లో నా ఫోన్ ను ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన దివంగత మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి తో ఫోన్ లో సంభాషిస్తుంటే నా ఫోన్ ను ట్యాపింగ్ చేసినట్లు తెలిపారు. నేను సామా న్య వ్యక్తి అయిన నా ఫోన్ ను ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. అప్పట్లో అందరి సమక్షంలో మాజీ మంత్రి నన్ను అవమానపరిచి మానసిక క్షోభకు గురిచేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాలు ఉండడం సహజమని, గత ప్రభుత్వం అవి మరిచి ఇతరుల ను ఇబ్బందులు పెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్ పాల్గొన్నారు.

## బస్సు రూట్స్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి -ఎఐఎస్ఎఫ్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్నగర్ బస్ డిపోలో సీఐ రాంజీ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా అడ్డాకుల, రాచాల, నందిపేట, మునిమోక్షం, దేవరకద్ర, తదితర కొన్ని గ్రామాలకు బస్సులు వెళ్లడం లేదని దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులు కళాశాలలకు వెళ్లడానికి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కావున తక్షణమే గ్రామాలకు బస్సులు నడపాలని వారు కోరారు .డిపో సిఐ మాట్లాడుతూ ,తక్షణమే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నందు, జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, హేమలత, రాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండలు

**చారకొండ: మేజర్ న్యూస్:** సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడుకొండల్ అన్నారు. మండలంలోని గోకారం గ్రామానికి చెందిన బాదగోని మల్లమ్మ అనారోగ్యంతో బాదపడుతూ హైదరబాద్లోని ఓ‌ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందింది. సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారయణరెడ్డి సహకారంతో మంజూరైన రూ. 52 వేల చెక్కును బాదితురాలు మల్లమ్మకు స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగేష్, కిరణ్, కాసిం, వెంకటయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని రాకొండ గ్రామంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి పై పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఎస్సై నరేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బల్మూరు మండల కేంద్రానికి చెందిన లింగస్వామి (46 ) పీర్ల పండుగను పురస్కరించుకుని తన అత్తగారి ఊరైన మండలంలోని రాకొండ గ్రామానికి వచ్చారు, ఈనెల 8 తేదీన రాత్రి 10 గంటల సమయంలో బంధువులతో కలిసి మద్యం సేవించారు. అనంతరం కుప్ప కూలిపోయారు, వెంటనే నాగర్ కర్నూల్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి ఆయనను తరలించారు. వైద్యుల పరీక్షించి లింగస్వామి అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు, మృతుని తమ్ముడు రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## బిఎల్ఓలకు ఓరెంటేషన్ ట్రైనింగ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బి ఎల్ ఓ లకు ఓరెంటేషన్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ ఇబ్రహీం బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి, వెల్దండ, చారగొండ, మండల పరిధిలోని బిఎల్ఓ లకు ఓరెంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమం మాస్టర్ ట్రేట్కనర్ ద్వారా ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీను నాయక్, కార్తీక్, సునీత, డీ టీ రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం



**కల్వకుర్తి మేజర్న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు, అనంతరం నగరకార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ దేశంలో 1949 జూలై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ప్రొఫెసర్ చే ప్రారంభమైన ఏబీవీపీ నేడు ప్రపంచంలో లక్షల సభ్యత్వలతో విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందన్నారు, ఏబీవీపీ నేటికీ 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని 77వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల సెంటర్లలో మరియు ప్రతి హై స్కూల్ సెంటర్లో ఏబీవీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిలు మోహన్, హరికృష్ణ, పూర్వ కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, వివిధ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి, తెలకపల్లిలో మహిళా శక్తి సంబరాలు : ఏపీఎం చంద్రయ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని పెద్ద పల్లిగ్రామంలో బుధవారం మహిళ శక్తి సంబరాలు భాగంగానిర్వహించారుకార్యక్రమంలో భాగంగా 18 చిన్న సంఘాలు పాల్గొన్నాయి. అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్న సమావేశంలో ఏపీఎం చంద్రయ్య పాల్గొని వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, బ్రిడ్జి లోన్లు, ప్రమాద బీమా తదితర అంశాలు వివరించారు. నాటు కోళ్ల పెంపకం వివిధ అంశాలపై అవగాహన చేశారు. సీసీలు, వివో ఏలు, గ్రామ సంఘం కార్యనిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జంగమయ్యపల్లి, అమ్మాపూర్ గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా 11 మంది వృద్ధులను గుర్తించినట్లు ఏపీవో జీవరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిసి రామాంజనేయులు,వివోఏ నాగలక్ష్మి,ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కనిమేట్ట గ్రామంలో మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** నాబార్డు వారి సహకారంతో ఎస్ఐఆర్డి ఎన్జీవో కొత్తకోట వారి ఆధ్వర్యంలో కనిమెట్ట గ్రామం నందు ముదిరాజ్ కమ్యూనిటీతో మత్స్య రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సంఘం ప్రారంభ సమావేశానికి వనపర్తి జిల్లా డీడీఎం మనోహర్ రెడ్డి హాజరై సభ్యులందరితో పరస్పరం చర్చించడం జరిగింది. ఈ ఎఫ్ఈఓ నిర్వాహన నిమిత్తం 27 లక్షలు నాబార్డ్ నిధులు మంజూరు చేసిందని సభ్యుల యొక్క పొదుపు మరియు వాటా దనం ఆధారంగా 15 లక్షలు ఈక్విటీ గ్రాండ్ మంజూరు చేస్తుందని వివరించడం జరిగింది. ఎఫ్ఈఓ లెక్కలు అన్ని ఎప్పటికప్పుడు రాసుకోవాలని వివరించడం జరిగింది. సభ్యులందరూ ఐక్యంగా ఉండి ఎఫ్ పి ఓ నందు వాటాదనం చెల్లిస్తే నా బార్డ్ వారి సహకారంతో ప్రతి సభ్యుడికి 2000 రూపాయలు నా బార్డు వారి సహకారం అందుతుందని అలాగే ఈ ఎఫ్ఈఓ ద్వారా చేపల ఆధారితంగా వర్తక వ్యాపారం అభివృద్ధి చేసుకొనుటకు బ్యాంకులో అనుసంధానం చేయబడుతుందని వివరించడం జరిగింది. సభ్యులందరూ ఐక్యంగా ఉండి వాటాదనము చెల్లించడం సమావేశాలు జరుపుకోవడం వ్యాపార ప్రణాళిక చేసుకోవడం సమిష్టిగా చేయాలని వారు వివరించడం జరిగింది . అదేవిధంగా ఈ కార్యక్రమానికి డాక్టర్ బి లక్ష్మప్ప జిల్లా ఫిషరీస్ అధికారి పాల్గొని ముదిరాజ్ కమ్యూనిటీలో చేపల ఆధారితంగా ఎలాంటి కార్యక్రమాలు చేస్తే సభ్యులకు లాభాలు వస్తాయో వివరించడం జరిగింది . ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబంలో ఆదాయం పెరుగుతుందని అందుకు కావలసిన సాంకేతిక పరిజ్ఞానం క్షేత్ర సందర్శన యాత్రలు ఎక్స్పోజర్ విజిట్స్ ఆదర్శవంతంగా ఉన్న వ్యాపార కేంద్రాలను చూపిస్తామని శిక్షణలు కూడా ఇస్తామని ఫిషరీస్ అధికారి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమాని వనపర్తి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివ కుమార్ పాల్గొని రైతులు వ్యాపారస్తులు మరీ ముఖ్యంగా నా బార్డు అందిస్తున్న సహకారం తోడుగా బ్యాంకు రుణాలు పొందవచ్చని అందుకు ప్రతి సభ్యుడు ఇలాంటి డిఫాల్ట్ కాకుండా రుణాలు తీసుకొని అప్పులు సకాలంలో చెల్లించిన వారికి బ్యాంకులు అప్పులు అందించుటకు ముందుకు వస్తాయని వివరించడం జరిగింది . ఎఫ్ఈఓ లెక్కలన్నీ రికార్డు పూర్వకంగా రాసి భద్రపరచాలని ఎల్డిఎం వివరించడం జరిగింది. అలాగే ప్రధానమంత్రి ఇన్సూరెన్స్ పథకాలు అందరూ బ్యాంకుల ద్వారా చేయించుకుంటే ప్రమాదం జరుగుతే కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని వివరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముదిరాజ్ కమ్యూనిటీ సభ్యులు మహిళలు , మాజీ వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజ్, మాజీ సర్పంచ్ గాదం రాణిపరామేశ్, మాజీ సర్పంచ్ సిపి సుమిత్ర పెంటయ్య ,మాజీ సర్పంచ్, నరుకుల బాలన్న మాజీ సర్పంచ్, నరుకుల శ్రీనివాసులు నూతన మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఆకుల ఇందిరమ్మ శ్రీనివాస్, మరియు వారితో పాటు 11 మంది డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కే కురుమయ్య కార్యదర్శి శ్రీ పి శ్రీనివాసులు సీఈవో శ్రీమతి పి అరుణ ఎస్ ఐ ఆర్ డి సిబ్బంది పాల్గొన్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వనపర్తి లో విజయవంతం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో సిఐటియు- ఏఐటీయూసీ - టి యు సి ఐ- బి ఆర్ టి యు- టిఎన్టియుసి- ఐసిఇయు తదితర సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి పాలిటెక్నిక్ నుండి బయలుదేరిన మహా ప్రదర్శన రాజీవ్ చౌక్, శంకర్ గంజ్, కమాన్ చౌరస్తా, గాంధీ చౌక్, రామ టాకీస్ ఏరియా నుండి జూనియర్ కళాశాల మైదానానికి చేరుకున్నది. అక్కడ జరిగిన బహిరంగ సభలో సిఐటి యు జిల్లా ఉపాధ్యక్షులు కే. సునీత, ఏఐటియుసి నాయకులు రమేష్, టి యు సి ఐ నాయకులు గణేష్ బిఆర్టీయూ నాయకులు విజయకుమార్ ,టి.ఎన్. టి యు సి నాయకులు శంకర్ ల అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు ప్రధాన వక్తులుగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, బి ఆర్ టి యు జిల్లా నాయకులు గట్టు యాదవ్ ప్రసంగిస్తూ పెట్టుబడిదారుల కోసం కార్మిక వర్గాన్ని బలి చేస్తారా? నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలోనే పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1926ను నేడు బిజెపి కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని, సంగం పెట్టుకునే హక్కు కష్టతరంగా మార్చిందని, 1886లో సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని నేడు రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటలు పనిచేయాలని నిర్ణయించిందని, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 తెచ్చి పది గంటల పని చేయాలని నిర్ణయించడం దారుణం అన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ పేరుతో ట్రేడ్ యూనియన్ చట్టం 1926, ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ చట్టం 1946, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ఈ మూడు చట్టాలు రద్దు చేసి పారిశ్రామిక సంబంధాల కోడు 2020 తీసుకొచ్చిందని ఇది ఉద్యోగ భద్రతకే ప్రమాదము తెచ్చిందని విమర్శించారు. ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో అభద్రతగా జీవించే స్థితి తెచ్చింది అన్నారు. కార్మిక శాఖను మధ్యవర్తిత్వ శాఖ గా మార్చిందన్నారు. సామాజిక భద్రత కోడ్ పేరుతో 9 కార్మిక చట్టాలను రద్దుచేసి పీఎఫ్, ఈఎస్ఐ భద్రత లేకుండా చేసిందన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించే పని పక్కన పెట్టిందన్నారు. వేతనాల కోడ్ పేరుతో వేతనాల చెల్లింపు చట్టం 1936, కనీస వేతనాలు చట్టం 1948, బోనస్ చెల్లింపు చట్టం 1965, సమాన వేతన చట్టం 1976 ఈ నాలుగు చట్టాల స్థానంలో వేతనాలు కోడ్ తెచ్చి వేతనాలకు గ్యారెంటీ లేకుండా చేసింది అన్నారు. వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, వర్కింగ్ కండిషన్స్ కోడు పేరుతో మొత్తం 13 చట్టాలను రద్దుచేసి ఈ కోడ్ తెచ్చింది అన్నారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ కు పన్ను వసూలు అయిపోయిందని మిగతా అనేక చట్టాలు మారిపోయి కార్మికులకు కనీస హక్కులు లేకుండా కాంట్రాక్టు కార్మికులకు గతంలో ఉన్న భద్రత లేకుండా చేశారన్నారు కాంట్రాక్టర్ కనీస వేతనం పిఎఫ్ ,ఈఎస్ఐ తదితర చట్టపరమైన హక్కులు అమలు చేసేందుకు, చేయించేందుకు ఉన్న ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ బాధ్యత లేకుండా చేసిందన్నారు. కాంట్రాక్టర్ దయ దక్షిణ్యాలకు వదిలేసిందన్నారు. కావున కేంద్ర బిజెపి ప్రభుత్వం సంపన్నులు మరింత సంపన్నులు చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు సిద్ధమైందని దీనికి వ్యతిరేకంగా ఈరోజు జరిగిన సమ్మె నరేంద్ర మోడీకి ఒక చెంపపెట్టు అని అన్నారు. వెంటనే లేబర్ కోట్లు రద్దు చేయాలని, ఈ చట్టాలను వెనక్కి కొట్టాలని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని ,కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలని ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, హమాలీ, రవాణా రంగం తదితర కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు .రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధానాలను అనుసరించేందుకు సిద్ధమవుతుందని కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలుకు సిద్ధమైందని వీటికి వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజావ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్స్, మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, జిల్లా కలెక్టరేట్ స్వీపర్స్ అండ్ గార్డెన్ వర్కర్స్, కడుకుంట్ల బెవరేజెస్ హమాలీలు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ హమాలీలు, హనుమాన్ టెక్డి హమాలీలు, న్యూ గంజు టౌన్ బజార్ హమాలీలు, తోపుడుబండ్ల కార్మికులు, కార్పెంటర్స్ వర్కర్స్, కస్తూర్బా వర్కర్స్, జిల్లా ఆస్పత్రి కార్మికులు, మెడికల్ కాలేజీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పరమేశ్వర చారి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు , టి యు సి ఐ జిల్లా నాయకులు కురుమయ్య, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, ఎల్ఐసి ఐసిఈయు బ్రాంచ్ అధ్యక్షులు రామకృష్ణ, బ్రాంచ్ కార్యదర్శి బిసన్న, ప్రజా వాగ్యేయకారుడు రాజారాం ప్రకాష్ ఆట, పాట డప్పుల దరువులచే అలరింపజేశారు. కళాకారుడు ఎన్. నాగరాజు, బాలే మియా,జేఏసీ నాయకులు వేణుగోపాల్ ,డిటిఎఫ్ నాయకులు ఏసోప్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిన్న కురుమన్న, ఎర్రకుర్మ, మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్లు, వరుణ్, నరేందర్, సెకండ్ ఏఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి,లక్ష్మీ, మహాజన అమాలి సంఘం జిల్లా నాయకులు గాంధీ, మొగులయ్య, శాంతమూర్తి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. కవిత, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంధం మదన్, జిల్లా నాయకులు డి. కురుమయ్య, పాల్గొన్నారు

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన సోషల్ వెల్ఫేర్ డిడి సునీత



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామంలో గల వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి(సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్)సునీత,ఎంపీడీఓ జయరాం నాయక్ తో కలిసి బుధవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు చేశారు.ప్రభుత్వ సంక్షేమ ఎస్సీ బాలుర,బీసీ బాలికల పాఠశాల,బిసి బాలికల కళాశాల వసతి గృహాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,విద్యార్థుల హాజరుశాతంను,విద్యార్థులకు అందించే భోజన పదార్థాల నాణ్యతను స్వయంగా స్వీకరించి పరిశీలించారు,విద్యార్థులు బస చేసే గదులను,మరుగుదొడ్లను,వంటగదిని,సామాన్లు భద్రపరిచే గదిని,పరిసర ప్రాంతాలను,సిబ్బంది హాజరు,వసతి గృహాల పనితీరుకు సంబంధించిన వివరాల నమోదు పుస్తకాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ అమలు చేస్తున్నారా అని అడగగా,విద్యార్థులు అమలు చేస్తున్నారని చెప్పారు,బిసి బాలికల కళాశాల విద్యార్థులు వసతి గృహంను మండల కేంద్రానికి మార్చాలని కోరగా,ఎస్సీ బాలుర విద్యార్థులు తాము ప్రస్తుతం ఉంటున్న వసతి గృహ భవనం శిథిలావస్థకు చేరుకున్నదని,భవనం పైకప్పులు ఊడి పడుతున్నాయని,ఎప్పుడు ఏం జరుగునో అని భయం భయంగా ఉందని,నూతన భవనంను ఏర్పాటు చేయాలని కోరారు.అందుకు ఆమె విద్యార్థులు అడిగిన సమస్యలను నమోదు చేసుకుని పై అధికారులకు తెలియజేస్తాననీ,విద్యార్థులు మాత్రం బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంరక్షకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బందెమ్మ, భారతి, విద్యార్థులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు స్వల్పంగా పెరిగిన వరద ప్రవాహం

### - దిగువకు 14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్రమంగా పెరుగుతూ వరద ప్రవాహం వచ్చి చేరుతుంది. ఎగువ కురుస్తున్న వర్షాలకు నీటి ప్రవాహం పెరుగుతూ వస్తుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 7,933 టిఎంసిలుగా నీటి నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఎగువ నుంచి ఒక్క లక్ష 22 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం జూరాల ప్రాజెక్టులోకి వచ్చి చేరుచున్నది. స్పిల్ వే గేట్ల ద్వారా 94,878 దిగువకు వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 28,658 క్యూసెక్కుల నీటిని ఆవిరి రూపంలో 44 క్యూసెక్కుల నీటిని భీమా లిఫ్టు వన్ ద్వారా 1300 క్యూసెక్కుల నీటిని కోయిల్ సాగర్ లెఫ్ట్ ద్వారా 315 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా 770 క్యూసెక్కుల నీటిని కుడి కాల్వ ద్వారా 400 క్యూసెక్కుల నీటిని ఆర్డీఎస్ లింకు కెనాల్ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని మొత్తం 1,26,365 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

## మొక్కలను నాటి ప్రకృతిని కాపాడండి

### వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వంగూరు మేజర్ న్యూస్.** మొక్కలను నాటి ప్రకృతిని కాపాడాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన బుధవారంమండలంలోని కోనేటిపురం గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలునాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అటవీశాఖ ఆధ్వర్యంలో18 కోట్ల మొక్కలను నాటాలన్న బృహత్తర కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. మనం చెట్లను కాపాడితే చెట్లు మనల్ని కాపాడతాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలన్నారు. ప్రకృతిని కాపాడుకుంటే మనల్ని ప్రకృతి కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్నామన్నారు. ఎంపీడీవో బ్రహ్మచారి ఏపీఓ శివ శంకర్ గౌడ్ ఈసీ కిషన్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి రమేష్ గౌడ్ కోట్ల రంగారావు వెంకట్ రెడ్డి విష్ణు జనార్ధన్ చంద్రశేఖర్ ఈజీఎస్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## చారిత్రాత్మకమైన కృష్ణదేవరాయ భవనానికి మరమ్మతులు చేయించి కాపాడుకోవాలి

### - వనపర్తి ఇన్చార్జి కలెక్టర్ విజయేంద్ర బోయి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలోని చారిత్రాత్మకమైన కృష్ణ దేవరావు భవనానికి మరమ్మతులు చేయించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందర బోయి అన్నారు .బుధవారం పట్టణంలోని కృష్ణ దేవరావు భవనం) కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాన్ని పరిశీలించిన కలెక్టర్ చాలా అద్భుతంగా ఉందని, నిర్మాణంలో వాడిన కట్టెలు, టైల్స్, రాజ భవన నిర్మాణాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఇంత మంచి చారిత్రాత్మక కట్టడాన్ని భవిష్యత్తు తరాల కొరకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవనం మొత్తం శుభ్రం చేయకుండా నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదని, మొత్తం భవనం శుభ్రం చేయించాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు రాజావారి భవనం ప్రాశస్త్యంతో పాటు పాలిటెక్నిక్ కళాశాల లైబ్రరీ, తరగతి గదులు, మెట్ల బావిని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, భవన ట్రస్ట్ మేనేజర్, గంధం నాగరాజు కలెక్టర్ ను చూపించి వివరించారు. 1885లో నిర్మించిన ఈ భవనాన్ని రాజా రామేశ్వర రావు 1959లో అప్పటి భారత ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి ప్రారంభోత్సవం చేశారని కలెక్టర్ కు వివరించారు.

## మా నాయకుడు జిఎమ్ఆర్‌తో నీకు పోలికా?

- మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడు మా జిఎంఆర్
- కార్యకర్తలతో కూడా కమిషన్లు తీసుకున్న మీరా మా ఎమ్మెల్యే గురించి మాట్లాడేది
- కురుమూర్తిరాయ ఎత్తిపోతల పథకం చైర్మన్ మల్లెపల్లి రాజావర్ధన్ రెడ్డి



**మదనాపురం మేనేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న మా నాయకులు జిఎంఆర్ తో నీకు పోలికేంటని కురుమూర్తి రాయ ఎత్తిపోతల చైర్మన్ రాజవర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాలు అధికార మదంతో మదమెక్కిన నువ్వు కల్లుతాగిన కోతి లాగా ప్రవర్తించేది నువ్వని ఆయన దుయ్యబట్టారు. మా నాయకులు న్యాయవాది కాబట్టి న్యాయన్యాల గురించే తెలుసు. ఇంజనీయర్ నని చెప్పుకునే నువ్వు చెక్ డ్యామ్ ల పేరుతో ఎంత ఇసుక దోపిడీ చేశావో నియోజకవర్గ ప్రజలందరికి తెలిసే నిన్ను ఇంట్లో కూర్చోబెట్టి నిద్ర లేని రాత్రులు చేసిన సంగతి మరువకూడదన్నారు. మా గ్రామం పక్కన నిర్మించిన దుప్పల్లి చెక్ డ్యామ్ మీకు ఈత పడటానికి తప్ప 10మంది రైతులకు కూడా ఉపయోగం లేకపోవడం నీకు రైతుల మీద ఎంత ప్రేముందో అర్థమవుతుందన్నారు. కమీషన్లు రావని మీ అధికారంలో కురుమూర్తిరాయ లిఫ్ట్ ను మూసేస్తే మా నాయకులు జిమ్మార్ గెలిసిన వెంటనే మరమ్మత్తులు చేయించి 4500 ఎకరాలకు నీరందించి అత్యధికంగా దిగుబడి తెచ్చి రైతుల కళ్ళల్లో ఆనందం నింపిన ఘనత మా నాయకునికే దక్కుతుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్న మా నాయకుని జోలికొస్తే కబడ్దార్ అని హెచ్చరించారు. మీరు నిర్మించిన మదనాపురం ఊక చెట్టు వాగు బ్రిడ్జి నిర్మాణం నీ కమిషన్ల కోసం కాంట్రాక్టర్లు భయపడి పని వదిలి వెళ్ళిపోయారు . మీ హయాంలో ఊక చెట్టు వాగు వంతెన తెగిపోయి నలుగురు ప్రాణాలు పోయాయి అప్పుడు మా జిఎంఆర్ నిరాహార దీక్ష చేస్తే పనులు ప్రారంభం చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మీ పబ్బం గడుపుకోవడానికి మా జిఎంఆర్ పై లేనిపోని మాటలు అంటే ప్రజల్లో సానుభూతి పెరుగుతుందని అనుకుంటున్నారు మిమ్మల్ని ఊర్లో నమ్మే పరిస్థితి లేదు. రానున్న స్థానికనికల్లో మా సత్తా ఏంటో చూపిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో మండల సమన్వయ కమిటీ సభ్యులు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనుల కార్యాచరణ పై కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో సమీక్ష జరిపారు. కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు కాగా ఆ నిధులతో పట్టణంలో సీసీ రోడ్లు, వీధి దీపాలు, హై మాస్ట్ లైట్లు, జంక్షన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు చేపట్టన్నారు. ఆయా పనులపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ముఖ్యంగా కోస్గి పట్టణంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (మురుగునీటి వ్యవస్థ) పనుల పై కలెక్టర్ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపీడీవోతో సుదీర్ఘంగా చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ఈఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్‌తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి చిత్ర పటం ద్వారా కలెక్టర్ కు క్లుప్తంగా వివరించారు. అయితే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారా వచ్చే మురుగు నీటి నిల్వ కోసం పట్టణ శివారులోని ఏదైనా మూడెకరాల ప్రభుత్వ భూమి కావాలని పబ్లిక్ హెల్త్ఈఈ కలెక్టర్‌ను కోరగా, వెంటనే ప్రభుత్వ భూమిని చూపించాలని కలెక్టర్ కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్‌ను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ప్రస్తుత పట్టణ జనాభా కంటే రెండింతల రెట్టింపు జనాభాకు అనుగుణంగా చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈఈ తెలిపారు. రూ.10.50 కోట్లతో కోస్గి పట్టణ డంపింగ్ యార్డ్‌కు సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ప్రహరీ నిర్మాణ పనులు ఇంతవరకు వచ్చాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో జంక్షన్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలని ఆమె సూచించారు. వాటితో పాటు రూ.37 కోట్లతో చేపట్టే అప్రోచ్ రోడ్లు, మేజర్‌లింక్ రోడ్స్, సీసీ, డ్రైనేజీల నిర్మాణాల గురించి కూడా కలెక్టర్ అధికారులతో చర్చించి టెండర్లు పూర్తయిన పనులను త్వరితగతిన ప్రారంభింప చేయాలని, ఇదివరకే కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఎంపీడీవో శ్రీధర్, మేనేజర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులను అభివృద్ధి చేసేందుకు కృషి

### - కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వీధి వ్యాపారులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం కల్వకుర్తి పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో టౌన్ వెండింగ్ కమిటీ (టీవిసి) సమావేశం పురకమిషనర్ అధ్యక్షతన నిర్వహించారు. స్ట్రీట్ వెండర్ జోన్లను గుర్తించడం, వీధి వ్యాపా రులను అభివృద్ధి చేసే ఉద్దేశ్యంతో సిఐజిఎస్ ఏర్పాటు, పట్టణ వ్యాప్తంగా వీధి వ్యాపారుల వివరాలను సేకరించే ప్రొఫైల్ సర్వే నిర్వహణ. వీధి వ్యాపారులకు స్టాల్స్ కేటాయింపు, తదితర అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా, వీధి వ్యాపారులు మరియు సిజిఐ గ్రూపులకు రుణాల మంజూరులో ఆలస్యం జరగకుండా చూసేందుకు, బ్యాంకు మేనేజర్లకు పలు సూచనలు చేశారు, రుణాలు మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు అందించాలని కమిషనర్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఐ నాగార్జున, డాక్టర్ శివరాం, టౌన్ ప్లానింగ్ అధికారి వికాస్, బ్యాంకు మేనేజర్లు, మెప్మా-టీ యంసి సిబ్బంది, చిరు వ్యాపారుల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757